జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

సంపుటి 12 సంచిక 45 విశాఖపట్నం అక్టోబరు 29 గురువారం 2020 8 పేజీలు వెల : 5.00



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

న్యూస్ ఈజ్ రైట్

6-2-29/3/12, 3వ అంతస్థు,

దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523


## రైతులకు కనీస మద్ధతు ధర ఖచ్చితంగా కల్పించాలి

### అగ్రి ఇన్‌ఫ్రా ఫండ్ ప్రాజెక్ట్, ఈ-మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్స్‌పై సిఎం సమీక్ష



అమరావతి (ప్రజాపాలన) : కనీస మద్ధతు ధర కన్నా తక్కువ ధరకు ధాన్యం కొనుగోళు జరుగుతున్నాయనే మాట రాకూడదని ముఖ్యమంత్రి జగన్ అధికారులతో అన్నారు. అగ్రి ఇన్‌ఫ్రా ఫండ్ ప్రాజెక్ట్, ఈ-మార్కెటింగ్ ఫ్లాట్‌ఫామ్స్‌పై సమీక్ష నిర్వహించారు. సీఎం యాప్ పనితీరును సమీక్షించారు. రైతులకు వారు తెచ్చే పంటలకు సరైన ధర వచ్చేలా వెంటనే చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఎంఎస్‌పీ కన్నా తక్కువ ధరకు కొనుగోళ్లు జరుగుతున్నాయనే మాట రాకూడదని అన్నారు. ఏయే పంటలకు ఎంఎస్‌పీ లభించడం లేదో సమాచారం యాప్ ద్వారా వస్తోందని అధికారులు సీఎంకు తెలిపారు. 10,641 ఆర్బీకేల ద్వారా పంటలకు కనీస ధరలు సమాచారం ఖచ్చితంగా రావాలని సీఎం చెప్పారు. ఆ నివేదికలను, అలర్ట్స్‌ను ప్రతిరోజూ పరిశీలించాలని ఆదేశించారు. రైతులకు 10 రోజుల్లో నగదు అందాలికనీస ధర ఎందుకు రావడంలేదో పరిశీలన చేసి, జిల్లాల్లో ఉన్న జేసీలద్వారా చర్యలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత ఆర్బీకేల్లోని అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా వివరాలు తెలుసుకుని.. ఆయా శాఖల ద్వారా రైతుల్ని ఆదుకునే చర్యలను చేపట్టాలని అధికారులతో అన్నారు. రైతులనుంచి చేసిన కొనుగోళ్లకు 10 రోజుల్లోగా నగదు అందేలా చూడాలని సూచించారు. 5812 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు వెల్లడించారు. వర్షాలకు దెబ్బతిన్న పంటలు కొనండిపంటలకు కనీస మద్దతు ధరల రేట్లను ఆర్బీకేల్లో ప్రదర్శించాలని సీఎం ఆదేశించారు. రైతులందరికీ తెలిసేలా పెద్ద పెద్ద పోస్టర్లు పెట్టాలన్నారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న వరి, వేరుశెనగ, పత్తిలాంటి పంటలను కొనుగోలు చేయాలన్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. పత్తిరై తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులకు సూచించారు.

## పరిశ్రమలు మూసేసిన వాళ్లా అభివృద్ధి ఊసెత్తేది?: మోదీ



ముజఫర్‌పూర్ (ప్రజాపాలన) : రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామంటూ చెబుతున్న కొందరు గతంలో ఇక్కడి పరిశ్రమలను మూసేసి చెడ్డపేరు తెచ్చారని ఆర్జేడీ సారథ్యంలోని 'మహాఘట్ బంధన్'పై ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. బీహార్ రెండో విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారంనాడు ముజఫర్‌పూర్ ర్యాలీలో మోదీ ప్రసంగించారు. 'ఒకప్పుడు వాళ్ల అధికారంలో ఉన్నప్పుడు ప్రైవేటు కంపెనీలు సైతం రాష్ట్రం విడిచి పారిపోయాయి. అదే వ్యక్తులు ఇవాళ ఉద్యోగాల గురించి మట్లాడుతున్నారు' అంటూ విపక్షాలపై ఆయన విసుర్లు విసిరారు. తమ ప్రభుత్వం సాధించిన విజయాలను, ఆర్జేడీ హయాంలోని 'ఆటవిక పాలన'ను మోదీ పోలుస్తూ.. గ్రామాలు, బీహార్ ప్రజల మెరుగైన సౌకర్యాల కోసం ఎన్డీయే ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనపై ఎంతో ఖర్చు చేసిందని, ఆ ప్రయోజనాలు ప్రజలకు ఇప్పుడు అందుతున్నాయని చెప్పారు. ఇందుకోసం రూ.లక్ష కోట్ల ప్రత్యేక నిధి కూడా ఏర్పాటు చేశామన్నారు. ఒకప్పుడు బీహార్‌లో అలజడులు సృష్టించి, అస్తవ్యస్థమైన పాలన అందించిన వాళ్లు మళ్లీ ఇప్పుడు అవకాశం కోసం ఎదురుచూస్తున్నారని విపక్షాలను విమర్శించారు. రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లే రోడ్ మ్యాప్ కానీ, పాలనానుభవం కానీ వారికి లేదన్నారు. యావత్ ప్రపంచం కోవిడ్ మహమ్మారిని ఎదుర్కొంటున్న అసాధారణ పరిస్థితుల్లో బీహార్ ఎన్నికలు జరుగుతున్నాయని ప్రధాని గుర్తుచేశారు. ఇలాంటి పరిస్థితుల్లో సుస్థిర ప్రభుత్వం ఏర్పడటం రాష్ట్రానికి అవసరమని చెప్పారు. కేవలం మాటలు చెప్పడం కాకుండా సుపరిపాలన అందించే వాళ్లే బీహార్‌కు అవసరమని పేర్కొన్నారు. బీహార్‌లో కొన్ని శక్తులు (విపక్షాలు) అధికారంలోకి వస్తే కోవిడ్-19ను ఎదుర్కోవడానికి, స్కీములకు వెచ్చించాల్సిన సొమ్ము ఏమవుతుందో ఊహించండని అన్నారు. కోవిడ్‌పై పోరాటానికి కృతనిశ్చయంతో ముందుకు వెళ్లాలంటే బీహార్‌కు నష్టం చేయాలనుకునే శక్తులను ఓడించాలని మోదీ పిలుపునిచ్చారు. 'మీ ఓటు బీహార్ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. మీ ఓటు దేశంలో బీహార్ పాత్రను డిసైడ్ చేస్తుంది' అంటూ మోదీ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

### జంగిల్ రాజ్‌కు రాకుమారుడు తేజస్వీ: మోదీ సెటైర్లు

మహాగట్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌పై ప్రధానమంత్రి నరేంద్రమోదీ విరుచుకుపడ్డారు. తేజస్వీని జంగిల్ రాజ్‌కు రాకుమారుడని మోదీ దుయ్యబట్టారు. బిహార్ రాజధాని పాట్నాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా తేజస్వీ యాదవ్‌పై పదునైన వ్యాఖ్యలతో దాడి చేశారు. "తేజస్వీ యాదవ్ బిహార్‌కు కాబోయే యువరాజు కాదు, జంగిల్ రాజ్‌కు రాకుమారుడు. కిడ్నాప్‌ల్లో వారి కుటుంబానికి కాపీరైట్లు ఉన్నాయి. మహాగట్‌బంధన్‌ను గెలిపిస్తే మళ్లీ ఆ జంగిల్ రాజ్ వస్తుంది. బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం వచ్చాకే మార్పు వచ్చింది. నితీష్ ప్రభుత్వం బిహార్‌ను ఉత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దింది. బిహారీల ఆశలను, ఆశయాలను నెరవేర్చేది ఎన్డీయే మాత్రమే" అని మోదీ అన్నారు. బిహార్ అసెంబ్లీకి ఈరోజు తొలి విడత పోలింగ్ ప్రారంభమైంది. మొత్తం 71 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ కొనసాగుతోంది. ఎన్నికల కమిషన్ తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యాహ్నం 3 గంటల వరకు 44.10 శాతం ఓటింగ్ నమోదైంది. ఒకటి రెండు చెదురు ముదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు ఈసీ పేర్కొంది.

## ఎస్వీబీసీ ఛైర్మన్‌గా సాయికృష్ణ యచేంద్ర



అమరావతి (ప్రజాపాలన) : శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ చైర్మన్ గా, వెంకటగిరి రాజకుటుంబీకులు వి.బి సాయికృష్ణ యాచేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి.తిరుమల తిరుపతి దేవస్థానముల వారి శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ (%ూఎదీజ%) చైర్మన్ గా వెంకటగిరి సంస్థానాధీశులు రాజకుటుంబీకులు, సంగీత గేయధార సృష్టికర్త, పదరాగిని సంస్థ అధినేత వి.బి. సాయికృష్ణ యాచేంద్ర ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించారు.

## రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేదు: అవంతి



విశాఖపట్నం (ప్రజాపాలన) : రాష్ట్రంలో ప్రస్తుతం స్థానిక ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేదని మంత్రి అవంతి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ.. 'రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించకుండా ఎన్నికల కమిషనర్ అఖిలపక్ష సమావేశాన్ని ఎలా నిర్వహిస్తారు..?. రాష్టంలో రోజుకు రెండు, మూడు కేసులు ఉన్నప్పుడు కరోనా షాకుతో ఎన్నికలు వాయిదా వేశారు. ఇప్పుడు రోజుకు రెండు మూడు వేల కేసులు ఉన్నప్పుడు ఎన్నికలు ఎలా నిర్వహిస్తారు. నిమ్మగడ్డ రమేష్ చంద్రబాబుకు అనుకూలంగా వ్యవహరించడం తగదు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి ఇష్టానుసారంగా వ్యవహరిస్తామంటే కుదరదు. కేంద్ర ప్రభుత్వమే కరోనా పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తోంది' అని మంత్రి అవంతి శ్రీనివాస్ పేర్కొన్నారు.

## ఎప్పుడు ఎన్నికలు జరిగినా గెలిచేది మేమే



అమరావతి (ప్రజాపాలన) : ఎస్ఈసీని ఓ రాజకీయ పార్టీకి తాకట్టు పెట్టేలా నిమ్మగడ్డ రమేష్ బాబు వ్యవహరిస్తున్నారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు విమర్శించారు. ఆయన బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ' రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని రాజకీయ పార్టీలను పిలిచి ఎన్నికలపై అభిప్రాయాలు తీసుకుంది. ఈ సమావేశానికి మేం వెళ్లడం లేదని, బహిష్కరిస్తున్నామని నిన్ననే స్పష్టంగా చెప్పాం. ఈసీ విడుదల చేసిన నోట్‌లో మేము చేసిన వ్యాఖ్యలపై ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థని ఒక రాజకీయ పార్టీకి తాకట్టు పెట్టారు. ఇదే ప్రక్రియను ఎన్నికలు వాయిదా వేసిన సమయంలో ఎందుకు పాటించలేదు. ఎన్నికలు వాయిదా వేయాలా..కొనసాగించాలా అని రాజకీయ పక్షాలను ఎందుకు అడగలేదు. ఎన్నికలు వాయిదా వెనుక కుట్ర దాగుంది అనటానికి ఇదే ఉదాహరణ. ఎన్నికల ప్రక్రియ ప్రారంభించే ముందు ప్రభుత్వాన్ని సంప్రదించాలని సుప్రీంకోర్టు చెప్పింది. రాజకీయ పక్షాలతో మాట్లాడాలనే నిర్ణయానికి ముందే ఎందుకు ప్రభుత్వంతో చర్చించలేదు. చంద్రబాబు నిమ్మగడ్డల కమిషన్‌గా ఎస్ఈసీని మారుస్తున్నారు. ఆ రోజు కేవలం మూడు, నాలుగు కరోనా కేసులు ఉంటే ఇవాళ 3వేల కేసులు ఉన్నాయి. ఎన్నికలు జరగాలని, ఆ ప్రక్రియను ప్రారంభిస్తే మీరు అర్థాంతరంగా వాయిదా వేశారు. ఇది ఎన్నికల కమిషన్ కాదు.. చంద్రబాబు-నిమ్మగడ్డ కమిషన్‌గా మిగిలారు. మీరు కేంద్రానికి రాసిన లేఖలో ఎన్ని మాటలు అన్నారు. ఆ లేఖలో ప్రభుత్వ ఆర్డినెన్స్ గురించి రాశారు. డబ్బు, మద్యం పంపిణీపై చట్టం చేస్తే మీకేమి సంబంధం? ఎన్నికల్లో మద్యం, ధనం ప్రభావం లేకుండా చూసేందుకు.. తెచ్చిన చట్టంపైనా నిమ్మగడ్డ రమేష్ విమర్శలు చేశారు. చంద్రబాబు రాసిన లేఖలో నిమ్మగడ్డ సంతకం చేశారు.రాజకీయ పక్షాలతో అఖిలపక్ష సమావేశం ఎందుకు జరపలేదు. వ్యక్తిగతంగా వన్ టు వన్ ఎందుకు నిర్వహించాలనుకున్నారు?. ఓ హొటల్‌లో రహస్య సమావేశాలు నిర్వహించిన వ్యక్తి నిమ్మగడ్డ. టీడీపీతో కుమ్మక్కై ఎస్ఈసీ పనిచేస్తే ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుంది. ఎన్నికలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భయపడదు. రాష్ట్రంలో ప్రజాబలం ఉన్న ఏకైక పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్సే. కరోనా రెండో దశ మొదలయ్యే ప్రమాదం ఉందని హెచ్చరికలున్నాయి. కరోనా తగ్గిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ రద్దు చేయాలని... టీడీపీ డిమాండ్ చేయడం హాస్యాస్పదం' అని అన్నారు.






## ప్రతిఒక్క విద్యుత్ వాడకం దారుడు తమ కరంటు బిల్లును డిజిట్ పేమెంట్ ద్వారానే చెల్లించాలి

### పద్మా జనార్ధన్ రెడ్డి, సి. యమ్. డి, సి. పి. డి. సీ. యల్.



నరసరావుపేట. ప్రజాపాలన : విద్యుత్ బిల్లుల చెల్లింపు నగదు రహితంగా డిజిట్ పేమెంట్ చేయడానికి ప్రజల్లో విస్తృత స్థాయి లో అవగాహన కోసం యన్. జి.ఓ సంస్థ ద్వారా తయారు చేసిన ఆడియో ని సెంట్రల్ పవర్ డీస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ కేంద్ర కార్యాలయం ఐన డాక్టర్ వైఎస్. అర్. విద్యుత్ భవనం విజయవాడలో ఆ సంస్థ చైర్మన్ మరియూ మేనేజింగ్ డైరెక్టర్ పద్మజనార్ధన్ రెడ్డి మరియు డైరెక్టర్ కె. సంతోషరావు ఆవిష్కరణ జరిగింది అని యన్. జి. ఓ అధ్యక్షులు ఆర్. కె. దుర్గ పద్మజ తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మరియూ యమ్ డి పద్మజనార్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యుత్ వాడకం దారుడు తమ కరంటు బిల్లు మొత్తం తప్పనిసరిగా నగదు రహిత చెల్లింపు చేయాలని, ఈ విధానం వల్ల వినియోగదారులు ఏ సమయంలో నై నా,ఎక్కడి నుండి ఐనా చెల్లింపు చేయడానికి సులభంగా ఉంటుందని ఈ యొక్క విధానాన్ని ప్రతిఒక్కవిద్యుత్ బిల్లు చెల్లింపుదారుడు అలవర్చుకోవాలి అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా యన్. జి. ఓ ప్రతినిధి ఆర్. కె. దుర్గ పద్మజ గురించి మాట్లాడుతూ ఒక మహిళ స్వచ్ఛందముగా ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన కలిపించటం ,ఇంధన పొదుపు నుండి వ్యవసాయ విద్యుత్ వాడకం దారులకు డైరెక్టుగా నగదు బదిలీ పథకాన్ని మరి ఇప్పుడు విద్యుత్ వాడకం దారులకు నగదు రహిత లావాదేవీలు జరపమని ప్రచారం చేయడంగొప్ప విషయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యన్. జి. ఓ సభ్యులు మైథిలి, కోటేశ్వరరావు, సాంబశివరావు పాల్గొన్నారు.

# రైతుబజార్‌లో సబ్సిడీ ఉల్లిపాయలు పంపిణీ ప్రారంభించిన చైర్మన్



పొన్నూరు (ప్రజాపాలన) : ఉల్లి పండించే ప్రాంతాల్లో వరదల వల్ల పంట పోవడంతో ఉల్లి ధరలు అమాంతం పెరిగిపోయాయి.కిలో ఉల్లి పాయల ధర రూ 90 నుంచి 100 వరకు పలుకుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ముందుకు వచ్చి ఉల్లి పాయలను రైతు బజార్ల ద్వారా సబ్సిడీపై అందిస్తోందని పొన్నూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బోనిగల వేణు ప్రసాద్ అన్నారు.

గురువారం స్థానిక రైతు బజార్ లో కిలో 40 రూపాయలకే ఉల్లి పాయలను అందించే పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతగా పొన్నూరు రైతు బజారుకు 50 టిక్కీలు సరుకు వచ్చిందన్నారు. పలు దఫాలుగా ప్రజలందరికీ ఉల్లి అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.వైస్ చైర్మన్ భవనం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి 11 వరకు ,సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు పంపిణీ ఉంటుందన్నారు. ప్రతి కుటుంబానికి ఒక కిలో చొప్పున అందిస్తామన్నారు. కావలసిన వారు ఆధార్ కార్డు తప్పక తీసుకు రావాలని కోరారు.

# నూతన అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే శంఖుస్థాపన



చందర్లపాడు అక్టోబర్28 (ప్రజాపాలన) : మండలంలో గుడిమెట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో ఎన్.ఆర్.యూ.ఎమ్ టనేషనల్ రూ అర్బన్ మి షన్ఈ నిధులు రూ. 19.5 లక్షల అంచనా విలువతో నిర్మించనున్న నూతన అదనపు తరగతి గదుల నిర్మాణానికి నందిగామ శాసన సభ్యులు డా॥మొండితోక జగన్మోహనరావు అధికారులతో కలిసి శంకుస్థా పన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చడానికి ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు అందులో భాగంగానే నాడు-నేడు కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి, విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య నందించడానికి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు, నిరుపేద విద్యార్థుల తల్లిదండ్రులకు మరింత మేలు చేసేందుకు అమ్మ ఒడితో పాటు జగనన్న విద్యా కానుక పథకాన్ని ప్రవేశ పెట్టి విద్యార్థులకు అవసరమైన స్కూల్ బ్యాగ్స్, పుస్తకాలు, టై, బూట్లు అందించి నిరు పేద తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని తగ్గించారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామపార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు : నరేంద్ర వర్మ



బాపట్ల (ప్రజాపాలన) : బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామంలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ పర్యటించారు. గ్రామ పార్టీ కమిటీతో గ్రామంలోని కొల్లా వెంకయ్య విజ్ఞాన భవనం వద్ద జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామ పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని మనం అందరం కలిసి పని చేసి పార్టీ కి పునర్వైభవం తీసుకురావాలని అన్నారు.

ఇటీవల ప్రాణాలు కోల్పోయిన తెలుగుదేశం పార్టీ కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నరసాయపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు మానం విజయచంద్ర, సీనియర్ నాయకులు కామేపల్లి కృషిబాబు, అమర్నేని చలపతి, ముప్పలనేని టిమో, కల్వకొల్లు రామారావు, నక్కా నాగరాజు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు : ఎమ్మెల్యే



చందర్లపాడు అక్టోబర్28 (ప్రజాపాలన) : గ్రామంలో జాతియ్య రురల్ అర్బన్ మిషన్ నిధులు రూ. 20.00 లక్షల అంచనా విలువతో నిర్మించనున్న ఫ్రూట్స్ మరియు వె జిటేబుల్ మార్కెట్ నిర్మాణానికి శాసనసభ్యులు జ గన్మోహన్ రావు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ,గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి పెద్దపెత్తున నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. చందర్లపాడు గ్రామంలో సరైన వసతులు కలిగిన మార్కెట్ లేక కూరగాయలు మరియు పండ్ల వర్తకం దారులు గ్రామంలోని రోడ్లపై ఎండనకా, వాననకా జీవనోపాధి కొరకు వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారని, ఇప్పుడా ఇబ్బంది లేకుండా మార్కెట్ నిర్మాణం జరిపి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# బాల కార్మికులను గుర్తించిన చేబ్రోలు పోలీసులు



చేబ్రోలు (ప్రజాపాలన) : మండల పరిధిలోని నారాకోడూరు గ్రామంలోని లలితా పరమేశ్వరి, లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్ లో బాల కార్మికులను చేబ్రోలు పోలీసులు గుర్తించారు వివరాల్లోకి వెళితే గుంటూరు అర్బన్ ఎస్పీ అమ్మి రెడ్డి ఆదేశానుసారం డిఎస్పి కమలాకర్రావు నేతృత్వంలో ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా లలితా పరమేశ్వరి, లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్లులలో 37 మంది బాలకార్మికులను కనుగొన్నారు. ఈ మేరకు యాజమాన్యాలపై తగు చర్యలు తీసుకుంటామని డీఎస్పీ కమలాకర్ రావు తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశం

ప్రకాశం (ప్రజాపాలన) : ప్రకాశం జిల్లా చీరాల రోటరీ క్లబ్ నందు భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శరణాల మాలతి రాణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాబోయే ఎన్నికలలో అన్ని స్థానాలలో మన పార్టీ నుండి అభ్యర్థులను పోటీలోకి దింపుతాం.ఇక్కడ తెలుగుదేశం,వై సి పీ లతో మనకు ఏ విధమైన సంబంధాలు లేవు. ప్రధాని ప్రవేశపెట్టిన అనేక మహిళా పథకాలు అత్యంత ప్రజాదరణ పొందారు.

# అన్ని స్థానాల్లో భాజపా పోటీ



చీరాల (ప్రజాపాలన) : రాబోయే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో భాజపా పోటీలో ఉంటుందని భాజపా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శరణాల మాలతి తెలిపారు. బుధవారం చీరాల రోటరీ క్లబ్ నందు భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలుగుదేశం, వై సి పీ లతో మనకు ఏ విధమైన సంబంధాలు లేవని.ప్రధాని ప్రవేశపెట్టిన అనేక మహిళా పథకాలు అత్యంత ప్రజాదరణ పొందాయని పేర్కొన్నారు.

మనం పెట్టిన పథకాలు అన్ని కూడా వై సి పీ పెట్టినట్లుగా ప్రచారం చేసుకుంటుదన్నారు. ఆ విధానం సరైనది కాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నీటి వీడ్కోలుతో ఘనంగా నివాళుల ర్పించిన మాల యువత దాసరి రంగనాథ్



విజయవాడ (ఉయ్యూరు) (ప్రజాపాలన) :- శ్రీ:శే దిరిశం గవాస్కర్ (బుజ్జి) కన్నీటి వీడ్కోలుతో ఘనంగా నివాళులర్పించిన మాల యువత దాసరి రంగనాథ్. బుధవారం రోజున ఉయ్యూరు దళిత, రాజకీయ నాయకుడు దిరిశం చారిటబుల్ ట్రస్ట్ అధినేత దిరిశం బుజ్జి అకాల మరణానికి చింతిస్తూ వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...బుజ్జి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ.....



గురువారం ఉయ్యూరులో బుజ్జి స్వగృహమునందు పార్థివదేహానికి నివాళులు అర్పించి సమాధి (బరియల్ ) కార్యక్రమంలో పాల్గొనినాము. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు శీలం రాజు, దాసరి రంగనాథ్, పినమాల నాగకుమార్, బొల్లేద్దు రమేష్, ఎంజీ.రవి, రజక నాయకులు రాచకొండా రాము, బిఎస్‌పి నాయకులు జోన్స్, పెగ్గం ప్రసాద్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు పక్షిమా ప్రాంతంలో సాగునీటి సాధన కోసం రిలే నిరాహారదీక్ష




గోనెగండ్ల (ప్రజాపాలన) :-రాయలసీమ యువజన వేదిక (ఆర్‌సిసి) జిల్లా ప్రధాన కార్యదర్శి రామరాజు మాట్లాడుతూ రాయలసీలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతం మన పక్షీమ ప్రాంతం, అనేక సంవత్సరాలుగా అభిర్వృద్ధి కి నోచుకోలేని కరువుకులకు వలసలకు పుట్టినిల్లుగా పిలవబడుతుంది ఇప్పటికి ఆగని రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వాలు ఎన్ని మారిన రైతుల బ్రతుకు మారవు అని అన్నారు.

ఈ కార్యక్రమం లో బాగంగా ఆర్‌డిఎస్ కుడి కాలువ గురించి, ఎల్ఎల్‌సి ఆయాకట్టు గురించి, మరియు వేదవతి, గుండ్రేవుల మొదలగు ప్రాజెక్టుల గూర్చి ప్రభుత్వము వెంటనే కర్నూల్ పక్షిమ ప్రాంతానికి న్యాయం చేయాలని సుమారుగా సగటున సంవత్సరానికి 4 నుండి 5 లక్షల మంది వరకు పక్షిమ ప్రాంతం నుండి వలసకు వెళ్లే పరిస్తితి నిరుద్రోగత కూడా చాలా విసమమ్ ఈ సమస్యలు తీరాలంటే ఒకే ఒక మార్గం అధోనిని జిల్లా గా చేయాలని డిమాండ్ చేశారు మీరు చేస్తున్నా ఈ ఉద్యమం లో రాయలసీమ కోఆర్డినేటర్ కమిటీ సహకారం ఎల్లపుడూ వుంటుందని ఈ కార్యక్రము చేపట్టినందు కు చాలా హర్షం వెక్తం చేశారు కలిసి కట్టుగా పోరాడుదాం మన హక్కులను మన ప్రాంత అబివృద్ధి ని సాధించుకుందాం అని తెలిపారు కార్యక్రమం లో రాయలసీమ విద్య వంతుల వేదిక, డిటిఎఫ్, ఎపిఎమ్ఆర్‌పిఎస్, హెచ్ఆర్‌సి బిసి సంగం, రెట్కతు కూలి సంఘం, ఎల్ఎల్‌సి అయాకట్టు సంఘం మరియు రాయలసీమ యువజన వేదిక (ఆర్‌సిసి) తదితర ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

# రైతు బజార్‌లో సబ్సిడీ ఉల్లిపాయలు పంపిణీ ప్రారంభించిన చైర్మన్



పొన్నూరు (ప్రజాపాలన) : ఉల్లి పండించే ప్రాంతాల్లో వరదల వల్ల పంట పోవడంతో ఉల్లి ధరలు అమాంతం పెరిగిపోయాయి. కిలో ఉల్లి పాయల ధర రూ 90 నుంచి 100 వరకు పలుకుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ముందుకు వచ్చి ఉల్లి పాయలను రైతు బజార్ల ద్వారా సబ్సిడీపై అందిస్తోందని పొన్నూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బోనిగల వేణు ప్రసాద్ అన్నారు.గురువారం స్థానిక రైతు బజార్ లో కిలో 40 రూపాయలకే ఉల్లి పాయలను అందించే పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతగా పొన్నూరు రైతు బజారుకు 50 టిక్కీలు సరుకు వచ్చిందన్నారు. పలు దఫాలుగా ప్రజలందరికీ ఉల్లి అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. వైస్ చైర్మన్ భవనం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు పంపిణీ ఉంటుందన్నారు. ప్రతి కుటుంబానికి ఒక కిలో చొప్పున అందిస్తామన్నారు. కావలసిన వారు ఆధార్ కార్డు తప్పక తీసుకు రావాలని కోరారు.

# పాఠశాల ప్రారంభోత్సవానికి ముందు తగు జాగ్రత్తలు తీసికోవాలి



వేటపాలెం (ప్రజాపాలన) : నవంబరు 2వ తేదీన పాఠశాలలు ప్రారంభం కానున్న సందర్భంగా మండలంలోని ప్రధానోపాధ్యాయులందరూ తమ పాఠశాల పరిదిలో ముందు జాగ్రత్తలు పాటించాలని మండల విద్యాధికారి ఎన్. ఏకాంబరేశ్వరరావు అన్నారు.

బుదవారం స్థానిక విద్యా వనరుల కేంద్రం నందు మండలంలోని అందరు ప్రధానోపాధ్యాయులతో ఆయన సమావేశమై మాట్లాడారు.

ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవిందంగాను, మధ్యాహ్న భోజన పదకం నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, కోవిడ్ కారణంగా పాఠశాలలో విద్యార్థుల పట్ల తీసికోవాల్సిన జాగ్రత్తలు, విద్యార్థుల తల్లి తండ్రులు తీసికోవలసిన జాగ్రత్తలను వారికి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్లు. మండలంలోని అందరు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# జగనన్న వైయస్సార్ బడుగు వికాసం పథకం అభినందనీయం



నరసరావుపేట (ప్రజాపాలన) : ఎస్సీ ఎస్టీలు పారిశ్రామిక రంగంలో ఎదగటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న వైయస్సార్ బడుగు వికాసం అనే నూతన పథకాన్ని ఎస్సీ ఎస్టీ అందించిన ముఖ్యమంత్రి కృతజ్ఞతలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ నాయకులు తెలిపారు. పట్టణంలో లో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అశోక్ , గుంటూరు జిల్లా మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కంభం పాటి దేవదానం, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చల్లగుండ్ల సతీష్ మాట్లాడుతూ జగన్ ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా దాదాపు కోటి రూపాయలు ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు వరంగా ఉందని అన్నారు. భారతదేశంలో ఎస్సీ ఎస్టీలకు కొత్త పారిశ్రామిక విధానం ద్వారా సబ్సిడీ కోటి రూపాయలు ముఖ్యమంత్రి ప్రకటించడం శుభ పరిణామం అన్నారు. ఎస్సీ ఎస్టీల వెలుగు నింపే కార్యక్రమం ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయలేదని, రాష్ట్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీలు వైయస్ జగన్ ఎల్లప్పుడు రుణపడి ఉంటారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దసరా పండగ సందర్భంగా ఎస్సీ ఎస్టీలకు జగనన్న వైయస్సార్ బడుగు వికాసం అనే పథకాన్ని ప్రారంభించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కార్యకర్తలు గుండె పోగు యోహాను, రామవరపు, కుక్కల పౌలు, దేవదానం, గోళ్ళమూడి బులెయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ ముష్కాన్ 13 మంది బాల కార్మికుల గుర్తింపు




వేటపాలెం (ప్రజాపాలన) : స్థానిక జీడిపప్పు పరిశ్రమలలో పనిచేస్తున్న బాలలను వేటపాలెం ఏ ఎస్ ఐ వెంకటపతి ఆద్వర్యంలో బుధవారం ఉదయం నిర్వహించిన ముష్కాన్ ఆపరేషన్లో 13 మంది బాలలను గుర్తించినట్లు ఏ ఎస్ ఐ వెంకట పతి తెలిపారు.

ఈ సందర్భంగా వెంకటపతి మాట్లాడుతూ అదుపులోకి తీసికొన్న బాలలకు పందిళ్లపల్లి పిహెచ్ సి లో కోవిడ్ పరీక్షలు నిర్వహించి వారికి ఉదయం అల్పాహారం అందించి, మంద్యాహ్నం భోజన ఏర్పాట్లు చేసి వారి తల్లి తండ్రులను పిలిపించి 14 సంవత్సరాల పూర్తి కాని పిల్లలను పనికి పంపించకూడదని, అట్లు చేయటం నేరమని వారికి చట్టం పై అవగాహన కల్పించటం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాలు మేరకు ఆపరేషన్ ముష్కాన్ నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం తల్లి తండ్రులను విచారించగా పాఠశాలలు లేక పోవటం తో తమవెంట ఫ్యాక్టరికి వచ్చారని, అక్కడే ఆడుకుంటూ మేము చేసే పనిని చూసి కొందరు పిల్లలు ఆటలలో భాగంగా పనిచెన్తూ కనిపించారని, మాపిల్లలను పాఠశాలకు పంపిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్, పోలీసులు, మహిళా సంరక్షణ అధికారులు పాల్గొన్నారు.

## కొత్త పేటలో పంట పోలాల పరిశీలన



వేటపాలెం (ప్రజాపాలన) : మండల వ్యవసాయాధికారి కొత్త పేట రెవిన్యూ గ్రామ పరిదిలోని పంట పొలాలను బుదవారం పరిశీలించినట్లు ఏ ఓ ఐ. కాశీ విశ్వనాద్ తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ కోత దశలో ఉన్న



వేరుశెనగ పంటలను పరిశీలించి వర్షాలు పడే వాతావరణం ఉన్నందున యంత్రాల ఉపయోగించి వేరు శెనగ కోతలు జరిగేలా చూచు కోవాలని సూచించారు. కొత్త యంత్రాలను పరిశీలించి తగు సూచనలిచ్చారు. యంత్రాలను మార్చుకునేటపుడు, పంటను నిల్వచేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ ప్రాంతంలోని మాగాణి పోలాలలోని వరి పైరు 30 – 40 రొజుల మద్య ఉన్న పైర్లను పరిశీలించారు. ఈ పైర్లలో ఆకుచుట్టు పురుగుని గమనించి నట్లు దీని నివారణకు క్లోరిఫైరిఫాస్ 1.5 మిలీ.ను ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించినట్లు తెలిపారు. ఈ పురుగుమందు వాడుట వలన పురుగు ఉధృతి కొంత మేర తగ్గించవచ్చునని. దీనితో పాటు ఎకరాకు సింగిల్ సూపర్ ఫాస్పేట్ 15 కి.లు. మ్యూరేట్ ఆఫ్ పొటాష్ 10 కిలోలు. యూరియా 5 కిలోలు వాడుకోవచ్చునని తెలిపారు. ఈ రబీలో నాట్లు వేయ బోతున్న రైతులు ముందుగా 30 రోజులలో వచ్చు తెగుళ్ల, కీటకాలను నివారించేందుకు గాను నాట్లు వేసే సమయంలో జీవన ఎరువు లైనట్వంటి సూడోమోనాస్ ద్రావణంలో నారుకట్టలను ముంచి నాటినట్లయితే ఎలాంటి తెగుళ్ళు, కీటకాలు ఆశించవని సూచించారు. కార్యక్రమంలో ఏ ఇ ఓ గోపి, గ్రామ వ్యవసాయ సహాయకులు స్వాతి, వినయ్ కుమార్, జి.తారకరామారావు, డి. శివనాగబాబు, రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో వార్డు వైసీపీ అధ్యక్షులు



సింధియా (ప్రజాపాలన) : పారిశ్రామిక ప్రాంతం న్యూ 40వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో వార్డు వైఎస్సార్సిపి కార్పొరేటర్ అభ్యర్థి, వార్డు అధ్యక్షులు గుండపు నాగేశ్వరరావు పాల్గొన్ని మాట్లాడుతూ ప్రియతమా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన పథకాల కార్యక్రమాలలో మా ప్రియతమా నాయకులు మాజీ ఎమ్మెల్యే, వైయస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్.మళ్ళ విజయప్రసాద్ అదేశాల మేరకు ప్రతీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నడం చాలా సంతోషంగా ఉందన్నారు.

అలాగే గర్భిణీ స్త్రీలు తనలో పెరుగుతున్న పిండానికి అవసరమైన పోషకాలు అందేలా పలు విధాలైన ఆహార పదార్థాలు ప్రభుత్వం అందిస్తుంది అని,అలాగే పాలిచ్చే తల్లులకు ఆహారం కూడా శిశువు పెరుగుదలకు తమ ఆరోగ్యానికి కావలసిన పోషక పదార్థాలను అన్నింటిని ప్రభుత్వమే ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని గర్భిణీ స్త్రీలు,పాలిచ్చే తల్లులు పోషకాహారలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు, తదుపరి 5 సంవత్సరాల పిల్లలకు విటమిన్–సీ,వ్యాదినిరోధక శక్తిని పెచ్చే డ్రాప్స్, టికాలు వేయడం జరిగింది, ఈకార్యక్రమంలో, సీపీడీఓ శ్రీలత, ఏఎన్ఎం రత్నకుమారి, మహిళశిశువు సంక్షేమశాఖ కార్యదర్శి గౌసా, ఆశావర్కర్ పావణి, నాగబుజ్జీ, అంగన్వాడీ టిచర్లు బి లక్ష్మీ, వరలక్ష్మీ, అయ్యలు పుణ్యవతి, కల్యాణీ, బాలితలు పాల్గొన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభం



అమరావతి (ప్రజాపాలన) : రాష్ట్ర డిజిపి గౌతమ్ సవాంగ్ ఐపియస్ వారి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపిఎస్ పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా ఉదయం నుండి ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభించిన విశాఖపట్నం జిల్లా పోలీసులు, రెండు (అక్టోబర్ 28, అక్టోబర్ 29) రోజుల పాటు కొనసాగనున్న ఆపరేషన్ ముస్కాన్. జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కు ప్రత్యేక పోలీసు రెస్క్యూ టీమ్ లను ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ. బాలకార్మికుల నిర్మూలనకే ఆపరేషన్ ముస్కాన్. కోవిడ్ 19 నిబంధనలు, జాగ్రత్తలను పాటిస్తూ వీధి, అనాథ, తప్పిపోయిన, పారిపోయి వచ్చిన బాలలను గరిష్ట సంఖ్యలో రక్షించే లక్ష్యంతో ఐ సి డి ఎస్, చైల్డ్ వేల్ఫేర్ కమిటిలతో కలిసి ఆపరేషన్ ముస్కాన్ నిర్వహిస్తున్న పోలీసులు.

రైల్వేస్టేషన్ల్లు,బస్ స్టేషన్లు, హెూటల్స్, దాబాలు, పరిశ్రమలు, దుకాణాలు,రద్దీ ప్రాంతాలలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు. ఇప్పటి వరకు అనకాపల్లి టౌన్ పిఎస్ పరిధిలో మహిళ రెండు సంవత్సరాల బాబు తో బిక్షాటన చేస్తుంది. సబ్బవరం 1, ఎస్. రాయవరం 2, కశింకోట 4, ఎలమంచిలి టౌన్ 1, రాంబిల్లి 1 మరియు అచ్యుతాపురం 3.(బాలురు 12, బాలికలు/మహిళ 2).

## రైతులపై తప్పుడు కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్య

### గురజాల మాజీ ఎమ్మెల్యే 'యరపతినేని'



పిడుగురాళ్ల, అక్టోబరు 28 (ప్రజాపాలన) : రాజధాని అమరావతిలో 300 రోజులకు పైగా నిరాహారదీక్ష చేస్తుంటే పట్టించుకోని ప్రభుత్వం మూడు రాజధానులపై రైతులు చేపట్టిన ర్యాలీని భగ్నంచేసి వారిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించడం దుర్మార్గమైన చర్య అని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రైతులు ఏమి తప్పు చేశారని వారిపై దాడిచేయించి బేడీలు వేసి జైలుకు పంపించారని ఆయన పేర్కొన్నారు. రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాలు ఇవ్వడమేనా వారు చేసిన తప్పు అని ప్రశ్నించారు. ఒకపక్క మూడు రాజధానులు పేరుతో డ్రామా ఆడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని అయోమయానికి గురిచేస్తున్న ప్రభుత్వం రాజధానిలో అన్నివర్గాల ప్రజలు నిరాహారదీక్ష చేస్తుంటే కిరాయి మనుషులను అక్కడకు పంపించి వారిపై దాడిచేయడం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రజలు సగర్వంగా తలెత్తుకొని తిరిగేలా స్వచ్ఛందంగా రాజధానికి భూములిచ్చిన రైతులకు చంద్రబాబునాయుడు అనేకమార్లు పాదాభివందనం చేయడం జరిగిందన్నారు.

ఎన్నికల ముందు రాజధానిగా మేము కూడా మద్దతు తెలియజేస్తామని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల తరువాత మాటమార్చి రైతుల కాళ్లు విరగ్గొట్టాలని చూడటాన్ని రాష్ట్ర ప్రజలందరూ ఖండిస్తున్నారన్నారు. రైతులపై ఎస్సీ ఎస్టీ యాక్ట్ పెట్టడం, రాజధానికి కులం అంటగట్టడం చేస్తున్నారని, కులాల ప్రస్తావన లేకుండా అందరూ స్వచ్ఛందంగా ఆందోళనలో పాల్గొని రాజధానిగా అమరావతి వుండాలని చెప్తావున్నారన్నారు. కావున రైతులకు బేడీలు వేసినందుకు భేషరతుగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి క్షమాపణ చెప్పి రాజధాని అమరావతిలోనే వుంటుందని ప్రకటన చేయాలన్నారు. రైతుభరోసా పేరుతో రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం విద్యుత్ మీటర్లు పెట్టి రైతుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేసి రైతులను ఇబ్బందులకు గురిచేయాలని చూస్తుందన్నారు. ఏడాదిన్నర అయినా రైతులకు వ్యవసాయపరంగా ఇంతవరకు చిన్నపని కూడా చేయలేదన్నారు. గత ఏడాది వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ఇంతవరకు నష్టపరిహారం చెల్లించలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలను నెలకొల్పి దళితులపై, బిసిలపై, మైనారిటీలపై దాడిచేసి ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.

టిడిపి హయాంలో పోవరం కడుతున్నప్పుడు వారి సొంత పేపర్ అయిన సాక్షిలో ఇష్టారాజ్యంగా తప్పుడు వార్తలు రాయించి కేంద్రంకు తప్పుడు రిపోర్టు పంపించారు, ఈ రోజు మీరు అదే బడ్జెట్ కావాలని కోరుతున్నప్పటికీ కేంద్రం ఒప్పుకునే పరిస్థితి లేకపోవడంతో పోలవరం ప్రాజెక్టు ఒక్క అంగుళం కూడా కదిలే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో ఇరిగేషన్‌కు సంబంధించి ఒక్క ప్రాజెక్టు కూడా ముందుకు కదల్లేదని, మీ చేతగాని ప్రభుత్వ పరిపాలన వల్ల ఈరోజు పోలవరానికి ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. భేషరతుగా చేసిన తప్పులకు, ఈ రాష్ట్రానికి చేసిన అన్యాయానికి రాష్ట్ర ప్రజానీకానికి క్షమాపణ చెప్పి ముఖ్యమంత్రి పదవి నుండి జగన్మోహన్‌రెడ్డి తప్పుకోవాలని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## నవంబర్ 2 నుంచి డాక్టర్ వైఎస్ఆర్ కంటి వెలుగు (అవ్వా, తాతలకు)....

- జిల్లాలో డాక్టర్ వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని 100% విజయవంతం చేయాలి....
- వైయస్సార్ కంటి వెలుగు పై గ్రామాలలో విస్తృత ప్రచారం కల్పించాలి.....
- జాయింట్ కలెక్టర్ ( అభివృద్ధి) సాయికాంత్ వర్మ....



కడప అక్టోబర్ 28 (ప్రజాపాలన) : నవంబర్ 2 నుంచి డాక్టర్ వైఎస్ఆర్ కంటి వెలుగు ఫేస్ – 3 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ( అభివృద్ధి) సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. ఫేస్ – 3 డాక్టర్ వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమం సందర్భంగా బుధవారం స్పందన హాల్లో జిల్లా స్థాయి టాస్కోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ( అభివృద్ధి) సాయికాంత్ వర్మ మాట్లాడుతూ నవంబర్ 2వ తేదీ నుంచి డాక్టర్ వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమం 10 నియోజకవర్గాలలోని 12 మండలాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గోపవరం, కలసపాడు, ఒంటిమిట్ట, చిన్నమండెం, ఓబులవారిపల్లె, ఎర్రగుంట్ల, మైలవరం, ప్రొద్దుటూరు, కాజీపేట, కడపలోని 49, 50, వార్డులలో డాక్టర్ వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ఈసారి వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని అవ్వాతాతలు గుంపులు గుంపులుగా రాకుండా కోవిడ్ నిబంధనలు పాటిస్తూ స్వచ్ఛందంగా ఒకరి తర్వాత ఒకరు వచ్చి కంటి పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. కంటి చూపు తగ్గిపోయిన అవ్వ, తాతలందరికీ కంటిచూపు ప్రసాదించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. కావున జిల్లాలోని 60 సంవత్సరాలు పైబడిన అవ్వా, తాతలందరూ తప్పకుండా కంటి పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. పరీక్షలు నిర్వహించిన తర్వాత అవసరమైనవారికి ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కంటి ఆపరేషన్లు అవసరమైనవారికి కడప, ప్రొద్దుటూరు, పులివెందుల ప్రభుత్వాసుపత్రులలో, ప్రైవేట్ ఎన్జీవో ఆస్పత్రులలో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. జడ్పీ సీఈవో, మున్సిపల్ కమిషనర్, వైద్య అధికారులు సమన్వయంతో సచివాలయలలో, సి హెచ్ సి,పి హెచ్ సి, ఏరియా ఆసుపత్రిలో బ్యానర్లు, పాంప్లెట్లు,కరపత్రాలు ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. కంటి పరీక్షలు నిర్వహించుకునే అవ్వ ,తాత లందరికీ టెంపరేచర్ టెస్ట్ చేసి కరోనా లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే కరోనా పరీక్షలు చేయించాలన్నారు. మెడికల్ అధికారులందరూ ఈ కార్యక్రమానికి సంబంధించి ఏ రోజు ఏ గ్రామం లో ఎంత మందికి కంటి పరీక్షలు నిర్వహించేది యాక్షన్ ప్లాన్ తయారు చేసి ఆయా గ్రామ సచివాలయలలో ప్రజలకు తెలిసే విధంగా నోటీస్ బోర్డులో అతికించాలన్నారు. 60 సంవత్సరాలు పైబడిన వారందరూ చాలా సెన్సిటివ్గా ఉంటారని మీరందరూ తప్పకుండా కోవిడ్ నిబంధనలు పాటించాల్సి ఉంటుందన్నారు. కంటి పరీక్షలు నిర్వహించే ప్రాంతంలో ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలన్నారు. వైద్యాధికారులకు కేటాయించిన టార్గెట్ ప్రకారం రోజుకు 25 మందికి పరీక్షలు నిర్వహించే విధంగా ఆయా ప్రాంత ప్రజలకు తెలియజేయాలన్నారు. 60 సంవత్సరాలు దాటి కంటిచూపుతో బాధపడుతున్న వారందరినీ వాలంటీర్ల ద్వారా గుర్తించాలన్నారు. ప్రతిరోజూ పారామెడికల్ కంటివైద్యులు రోజుకు 25 మందికి కంటి పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డాక్టర్ వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లాలోని వైద్యాధికారులందరూ ఒక ఛాలెంజ్గా తీసుకుని 100% విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి టి సి ఓ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ లవన్న, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అనిల్ కుమార్, రిమ్స్ సూపర్నెంట్ డాక్టర్ ప్రసాద్ రావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి, జిల్లాలోని వైద్యాధికారులు, ఎన్జీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న బాధితులకు ఎంఎల్‌సి 'జంగా' పరామర్శ



పిడుగురాళ్ల, అక్టోబరు 28 (ప్రజాపాలన) : మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో వైసిపికి చెందిన ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో గాయాలపాలై చికిత్స పొందుతున్న బాధితులను బుధవారం ఎంఎల్‌సి జంగా కృష్ణమూర్తి పరామర్శించారు.

ఈ సందర్భంగా పట్టణంలోని పల్నాడు హాస్పటల్‌లో ఘర్షణలో గాయపడిన బాధితులు చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎంఎల్‌సి జంగా కృష్ణమూర్తి హాస్పటల్‌కు చేరుకొని బాధితులను పరామర్శించారు. అంతేకాకుండా ఇరువర్గాలకు నచ్చజెప్పి రాజీపడాలని సూచించారు. పార్టీకి చెడ్డపేరు తీసుకురాకుండా అందరూ కలిసిమెలిసి పనులు చేసుకోవాలని సూచించినట్లు తెలుస్తోంది. బాధితులను పరామర్శించిన వారిలో జంగా వెంట మాజీ జడ్‌పిటిసి కట్టా వెంకటేశ్వరరెడ్డి, తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## రాష్ట్ర అధ్యక్షులు శంకర్ రావుని సత్కరిస్తున్న గాజువాక అధ్యక్షులు



విశాఖపట్నం (ప్రజాపాలన) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు బీసీల అభ్యున్నతికి సంక్షేమానికీ,విస్తృతస్థాయిలో విశేషమైన కృషి చేయాలి అని రాష్ట్ర పర్యటనలో భాగంగా ఈరోజు విశాఖపట్నం సింధూర ఫంక్షన్ హాల్లో విశాఖపట్నం జిల్లా స్థాయి బీసీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది,ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్ రావుని గాజువాక బీసీ అధ్యక్షులు జాగారపు శ్రీను,మహిళ అధ్యక్షులు శ్రీమతి.రెయ్యి రత్న ,యూత్ ప్రెసిడెంట్ సనపల ఢిల్లీశ్వర రావు, ప్రధాన కార్యదర్శి పీ హేమంత్ తదితరులు కలిసి చిరు సత్కారం చేయడం జరిగింది.

## అధికారులు చేస్తున్న విశేషమైన కృషి ప్రశాంశనీయం



విశాఖపట్నం (ప్రజాపాలన) : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రగతికి సీనియర్ అధికారులు చేస్తున్న విశేషమైన కృషి ప్రశాంశనీయమని స్టీల్ ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు, సీనియర్ ఛీఫ్ జనరల్ మెనేజర్ ఎం రాంప్రసాద్ సేవలను గుర్తిస్తూ సెంట్రల్ స్టోర్స్ డిపార్టుమెంట (సీఎస్డీ) బుధవారం ఆయన ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి ప్లాంట్ ప్రగతికి రాంప్రసాద్ చేసిన సేవలు మర్చిపోను అని అన్నారు, అనంతరం ఛీఫ్ జనరల్ మెనేజర్ ఎం రాంప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులు అందరు సహకారంతోనే ప్లాంట్ ప్రగతి పథంలో పయనిస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు గంధం వెంకట్రావు, డి సంపూర్ణ, బి మురళి రాజు, బిఎంకే నాయక్, గంట్యాడ పైడిరాజు, కె కృష్ణమూర్తి, ఆదిరెడ్డి, పిజి రెడ్డి, రామ్ రెడ్డి తదితర కార్మిక నాయకులు పాల్గోన్నారు.

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 29, అక్టోబరు 2020

# 'ప్రైవేటు' కోసమేనా హేతుబద్ధీకరణ !

పాఠశాలల ఏర్పాటు, నిర్వహణ అనేది ప్రైవేటు, ధార్మిక, దాతృత్వ, మత సంస్థల బాధ్యత అని...ప్రభుత్వానిది కాదని చెబుతున్న జాతీయ విద్యా విధానాన్ని (ఎన్ఇపి) నిజానికి తిరస్కరించాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదంటే తన దిశను మార్చుకున్నట్టేనని అర్థమౌతుంది. 'అమ్మ ఒడి' ప్రవేటు పాఠశాలలకు వర్తింపు, బోధనా మాధ్యమంగా మాతృ భాష రద్దు, పూర్వ శిశు విద్యపై అత్యుత్సాహం వంటి చర్యల అమలు యొక్క పర్యవసానాలు చివరికి ప్రవేటు విద్యా మార్కెట్‌కు దోహద పడతాయని అభిప్రాయం బలపడుతున్నది. ఈ ప్రమాదం ఒకవైపు ఉండగా...రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 53 జీఓ ద్వారా హేతుబద్ధీకరణ పక్రియను చేపట్టింది. దీనివల్ల ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలకు దీర్ఘకాలంలో నష్టం జరిగినా...ప్రాథమిక పాఠశాలలు తక్షణం మరణశయ్య పైకి చేరడం ఖాయంగా కనిపిస్తున్నది. గతంలో 20 లోపు పిల్లలకు ఒకరు, 21-60 వరకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేవారు. ప్రస్తుతం కూడా 60 లోపు ఎంతమంది పిల్లలున్నా ఇద్దరు టీచర్లే ఉంటారు. ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉండకపోవడం ఆహ్వానించ దగ్గదే అయినా...1-60 వరకు పిల్లలకు ఇద్దరు టీచర్లే ఉండడం హేతుబద్ధంగా లేదు. 60 లోపు ఎంతమంది పిల్లలున్నా ఇద్దరు టీచర్లు ఉండాలన్న నిబంధన కారణంగా... ఆచరణలో 40 నుండి 60 మంది పిల్లలున్న బడులలో పని చేస్తున్న ఉపాధ్యాయులు...30 లోపు పిల్లలున్న పాఠశాలకు వెళ్లడానికి ఇష్టపడతారు. 5 తరగతులు 19 సబ్జెక్టులను అదీ ఆంగ్ల మాధ్యమంలో తక్కువ పిల్లలున్న బడులలో అయితే న్యాయం చేయగలమన్నది కారణంగా వుంది. 20 మంది పిల్లలున్న బడులలో ఇద్దరు టీచర్లకుగాను ఉపాధ్యాయ పోస్టుల కొరత ఉంటుంది. కాబట్టి 40 నుండి 60 మధ్య పిల్లలున్న పాఠశాలలు కొన్ని ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారతాయి. 20 నుండి 60 మధ్య పిల్లలున్న పాఠశాలల సంఖ్య అధికం. అందువలన 41 మంది పిల్లలు వున్న దగ్గర 3వ పోస్టు, 61 మంది పిల్లలు వున్న దగ్గర 4వ పోస్టు ఇవ్వడం హేతుబద్ధమైనది. పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించకపోవడం, సరిపడా టీచర్లను ఇవ్వకపోవడం సరైనది కాదు. విద్యా ప్రమాణాల మెరుగుదల, వనరుల సక్రమ వినియోగం పేరుతో చేస్తున్న రేషనలైజేషన్‌ను పాలకులు చాలా సంకుచిత దృష్టిలో అమలు చేస్తున్నారు. ఉన్న పోస్టులను సర్దుబాటు చేయడం తప్ప కొత్తవి ఇవ్వకుండా...కేవలం ఉపాధ్యాయులు, విద్యార్థుల నిష్పత్తికే పరిమితం అవుతున్నారు. పాఠ్య ప్రణాళికలు, బోధన పరిస్థితులు, పాఠశాలల మౌలిక వసతులు, ప్రాంతాల మధ్య వ్యత్యాసం, విద్యార్థుల సామాజిక స్థాయి వంటి అంశాలు హేతుబద్ధీకరణకు ప్రమాణాలుగా తీసుకోవడం లేదు. ఒక సమగ్రమైన అధ్యయన ప్రక్రియగా కాక కేవలం యాంత్రికంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తికే పరిమితం అవుతున్నారు. దీనిని ప్రభావితం చేసే అంశాలను పరిగణ లోకి తీసుకోకుంటే అది సహేతుకమైనది ఎలా అవుతుంది? మరీ ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలలో జరిగే ఈ ప్రక్రియ ప్రవేటు పాఠశాలలకు వర్తించకపోవడం ఒకటైతే దీనికి నిబంధనలు రూపొందించేటప్పుడు ప్రైవేట్ పాఠశాలల నుండి ఉండే పోటీని పరిగణలోకి తీసుకోకపోవడం పెద్ద లోపంగా వుంది. 'పిల్లలు పెరిగితే టీచర్లు పెరుగుతారు. పిల్లలు తగ్గితే టీచర్లు తగ్గుతారు" అన్నది రేషనలైజేషన్ ప్రాథమిక సూత్రం. పైకి చూడడానికి ఈ వాదన న్యాయంగా కనిపిస్తుంది. కానీ సారంలో పిల్లలు తగ్గారని టీచర్లను తగ్గిస్తే పిల్లలు పెరుగుతారా? ఇంకా తగ్గుతారు. తగ్గారని మరలా టీచర్ల సంఖ్య తగ్గుతుంది. మరలా పిల్లల సంఖ్య తగ్గుతుందే కానీ పెరగదు. ఫలితంగా రెండు లేదా మూడు రేషనలైజేషన్లకు ఆ పాఠశాలలు మూతబడతాయి. ఊబిలో ఉన్నవాడు పైకి రావాలని ప్రయత్నించేకొద్దీ మరింతగా ఊబి లోకి దిగబడిన చందంగా హేతుబద్ధీకరణ ప్రక్రియ ఉంది. 60 మంది పిల్లలు దాటిన బడిలో ముగ్గురు ఉపాధ్యాయులు ఉంటారు. ఏ కారణంగానైనా ఇద్దరు పిల్లలు తగ్గి 59 మంది అయితే ఇద్దరు టీచర్లవుతారు. ఇద్దరు టీచర్లుంటే విద్యార్థులు 59 మందికన్నా తగ్గుతారే తప్ప పెరగరు. ఈ పద్ధతిలో 60 లోపు పిల్లలున్న బడులు కాస్తా 20 మంది 30 మంది పిల్లలున్న బడులవుతాయి. రెండు మూడు వరస రేషనలైజేషన్లతో అవి పూర్తిగా కనుమరుగైపోతాయి. తదుపరి దీని ప్రభావం ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలపై పడుతుంది. వాస్తవంగా పిల్లల సంఖ్య తగ్గుతుందంటే అక్కడ అదనపు సహాయం చేయడం అవసరమని అర్థం. ప్రైవేట్ బడుల నుండి పోటీ వల్ల లేదా చదువుతున్న బడిలో లోపాల వల్ల పిల్లలు తగ్గుతారు. అటువంటి చోట నిర్దిష్టమైన అధ్యయనం చేపట్టి సహాయం చేయడం హేతుబద్ధమైన చర్య అవుతుంది. ఇటువంటి ప్రయత్నంలో భాగంగా ఉపాధ్యాయ ఉద్యమం ఒత్తిడి ఫలితంగా 2017 రేషనలైజేషన్‌లో 80 మంది పిల్లలున్న బడులను మోడల్ పాఠశాలలుగా గుర్తించి ఐదుగురు ఉపాధ్యాయులను ఇచ్చారు. అయితే ఉపాధ్యాయులను ఇచ్చారే తప్ప ఇతర సౌకర్యాలను కల్పించకపోవడం ద్వారా పాలకులు దీనిని కూడా విఫల ప్రయోగంగా మార్చారు. హేతుబద్ధీకరణ ప్రక్రియ పాఠశాలల మూత, టీచరు పోస్టుల రద్దు లక్ష్యంగా సాగుతున్నది. ప్రస్తుతం అమలవుతున్న హేతుబద్ధీకరణ ప్రక్రియలో ఉన్న మరో ప్రమాదం ఏమిటంటే బడిలో పిల్లల సంఖ్య పెరగడం లేదా తగ్గడం అనేది కేవలం ఉపాధ్యాయుని విశ్వసనీయతకు సంబంధించిన విషయంగా చూస్తుంది. వాస్తవానికి అది ప్రభుత్వం, విద్యా శాఖల విశ్వసనీయతకు సంబంధించినది. ప్రభుత్వ ప్రోత్సాహంతో విద్యా వ్యాపారం వెర్రితలలు వేస్తున్న రాష్ట్రం మనది. ప్రభుత్వ పాఠశాలలు సంక్షోభంలో ఉన్నాయంటారు. దీనిని అధిగమించాలనీ అంటారు. కానీ అవి సంక్షోభంలో ఎందుకు ఉన్నాయో మాట్లాడరు. అలా మాట్లాడితే కారణం విద్యా మార్కెట్ వైపు చూపవలసి ఉంటుంది. ఉమ్మడి బడి (కామన్ స్కూల్) పెట్టవలసి ఉంటుంది. విద్యా హక్కు చట్టం చెప్పిన 1:30 ప్రకారమే రేషనలైజేషన్ చేస్తున్నామని ప్రభుత్వం వాదిస్తున్నది. అయితే 1:30 అనేది ఒక ఆచరణాత్మక పరిమితి మాత్రమే. అదే ఆదర్శం కాదు. దానిని అధిగమించరాదనీ కాదు. పైగా కేవలం ప్రభుత్వ బడులు మాత్రమే ఉండి, ప్రైవేట్ బడుల నుండి పోటీ లేనప్పుడు అది సమ్మతమే. ఒక వైపు ప్రైవేట్ పాఠశాలల్లో తరగతికి ఒక టీచరు చొప్పున ఉంటారు. వాటి నుండి పోటీని తట్టుకోవాలంటే ఇక్కడ కూడా తరగతికి ఒక టీచరు ఉండడం హేతుబద్ధమౌతుంది. ఆంగ్ల మాధ్యమంలో బోధన పెట్టడం వల్ల 1:20 గా మార్చడం సరైనది. బోధనా మాధ్యమం అనుభవం చెబుతున్నది ఏమంటే ప్రభుత్వ పాఠశాలలో మాతృభాష, ప్రైవేట్ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం అనేవి ఎల్లకాలం స్థిరంగా ఉండవు. మాతృభాషలో బోధన కోరుకునే శక్తులు ప్రైవేట్ బడుల్లో కూడా అమలు చేయించలేక పోవడం వలన ప్రభుత్వం ప్రభుత్వ బడులలో కూడా ఆంగ్ల మాధ్యమం పెట్టింది. అలాగే రేషనలైజేషన్ ప్రభుత్వ బడులకు మాత్రమే ఉండి ప్రైవేట్ బడులకు లేకపోవడం, ప్రభుత్వ బడులలో టీచరు పోస్టులు రద్దు అవుతుండడం, ఎటువంటి నియంత్రణ లేకుండా ప్రైవేట్ బడులను వదిలేయడం వలన ఈ రెండు రకాల బడులు ఎల్లకాలం ఉండవు. ప్రభుత్వ బడులను కాపాడుకోవాలనే శక్తులు ఒక వైపు ప్రభుత్వ బడులలో సౌకర్యాలతో పాటు టీచర్ పోస్టులను కాపాడుకోవడానికి...మరోవైపు ప్రైవేట్ బడులపై నియంత్రణ లక్ష్యంగా ఉద్యమించకపోతే ప్రభుత్వం ఒక బడిని మాత్రమే ఉంచుతుంది. అదీ ప్రైవేటు బడి. రేషనలైజేషన్ అంతిమ లక్ష్యం కూడా అదే. అందుకే రేషనలైజేషన్ రద్దు లక్ష్యంగా ఉద్యమించాలి.

# వివక్ష లేని సమాజానికై అక్షరసమరం






రోజురోజుకూ మహిళలపై హింస పెరిగిపోతోంది. అందులోనూ దళిత మహిళలపై ఆ ప్రభావం మరీ ఎక్కువగా ఉంటుంది. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం గురించి మాట్లాడుకోవాలంటే లింగ, కుల వివక్ష, అస్థిత్వ రాజకీయాల గురించి కచ్చితంగా చర్చించి తీరాల్సిన సమయం ఇది. ఎందుకంటే కులతత్వంతో పాటు రాజకీయాల ప్రభావం దళిత మహిళలపై తీవ్రంగా ఉంది. ఇటీవల జరిగిన హత్రాన్ సంఘటన దీనికి ఓ ఉదాహరణ. ఈ విషయాలనే ఐదుగురు రచయిత్రులు తమ రచనల ద్వారా ప్రపంచానికి తెలియజేశారు. వారి గురించి ఈ రోజు మానవిలో తెలుసుకుందాం... దేశంలో అనేక మార్పులు జరుగుతున్నాయి. జీవన ప్రమాణాలలో పెరుగుదల ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగిన మన రాజ్యాంగంలో పొందుపరచబడినట్టు 'అందరికీ సమానత్వం, దాన్ని ఆచరించడం' అనేది ఈనాటి విషయం కాదు. అయినప్పటికీ చాలా ప్రాంతాల్లో దళితులను సమానంగా చూడరు. అసలు వారిని మనుషులుగానే గుర్తించరు. పురాతన గ్రంథాలను అనుసరించి సమాజంలో వారు పోషించాల్సిన సాంప్రదాయ పాత్రలతో ఇప్పటికీ కట్టుబడి ఉన్నారు. ఇటీవల 19 ఏండ్ల దళిత బాలికపై నలుగురు అగ్రకుల వ్యక్తులు లైంగిక దాడికి పాల్పడితే సాక్ష్యాలను తారుమారుచేశారు. ఆమె మృతదేహాన్ని కుటుంబం అనుమతి లేకుండానే పోలీసులు దహనం చేశారు. ఇది తీవ్ర చర్చకు దారితీసింది. దేశంలో జరుగుతున్న ఇటువంటి భయానక పరిస్థితులు దళితు లను మరింత అభద్రతా భావంలోకి నెట్టి వేస్తున్నాయి. ముఖ్యంగా ఈ సంఘటనతో భారతదేశంలో మహిళలకు గౌరవం లేదని, వారి శ్రమను దోపిడీ చేస్తున్నారని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. వివక్షలేని ఓ మెరుగైన ప్రపంచం రావాల్సిన అవసరాన్ని తమ రచనల ద్వారా తెలియజేశారు ఈ ఐదుగురు రచయిత్రులు. సాహిత్య ప్రపంచానికి పరిచయం చేయాల్సిన అవసరం లేని పేరు బామా ఫౌస్టినా సూసైరాజ్. ఈమె జయ కాంతన్, అఖి లాన్, మణి, పార్థసార్థి వంటి ప్రముఖ తమిళ రచయితల నుండి ప్రారంభంలోనే ప్రశంసలు పొందిన స్త్రీవాద రచయిత్రి. ఓ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేసే ఈమె అక్కడ దళిత పిల్లల పట్ల అగ్రకులస్తులు దురుసుగా ప్రవర్తించడం తీవ్రంగా కలచివేసింది. ఆ బాధాకర సంఘటనలే ఈమెను రాయడానికి ప్రోత్సహించాయి. 1958లో జన్మించిన ఈమె 1992లో 'కరుక్కు' అనే మొదటి పుస్తకాన్ని రచించారు. ఈ పుస్తకం 2000లో క్రాస్వర్డ్ బుక్ అవార్డును గెలుచుకుంది. అలాగే 'సంగతి' (2005), 'హరం-స్కార్మ్ సార్ అండ్ అదర్ స్టోరీస్ (2006), వెండెట్టా (2008)లో ఈమె రచనలు. బామా ఆలోచనలు నిత్యం సమాజంలో దళితులు ఎదుర్కొంటున్న కుల వివక్ష, లింగ వివక్షపై కేంద్రీకృతమై ఉంటాయి. ప్రస్తుత రాజకీయాల్లో మార్పు తీసుకురావాలంటే తన చేతిలో ఉన్న ఏకైక ఆయుధం తన రచనలే అని బలంగా నమ్మిన వ్యక్తి ఈమె. రచయితగానే కాక ఓ సామాజిక కార్యకర్తగా పని చేసే ఈమె అప్పు చేసి మరీ తమిళనాడులో దళిత పిల్లల కోసం ఓ పాఠశాల స్థాపించారు. కుల, లింగ వివక్షపై విశేష కృషి చేసిన ఈమె ఏప్రిల్ 21, 2012న కన్నుమూశారు. బాబీతాయి కాంబ్లే అమ్మమ్మా తాతయ్యల దగ్గర పెరిగారు. దళిత కులానికి చెందిన మహర్ కమ్యూనిటీకి చెందిన వాతారణంలో ఈమె చిన్నతనం గడిచింది. ఇక్కడ ఎక్కువ మంది పేదరికం లో నివసించారు. అత్యంత చిన్నతనంలోనే ఓ దుకాణ యజమానితో ఈమె వివాహం జరిగింది. ఆ దుకాణంలో బాబితాయి పని చేస్తుండేది. కిరాణా సామాగ్రిని చుట్టే వార్తాపత్రికల ద్వారా చదవడం నేర్చుకున్నారు ఈమె. అదే ఈమెను సాహిత్య ప్రపంచానికి పరిచయం చేసింది. ఓ దళిత మహిళగా ఉన్న బాబీతాయి తన స్వీయ అనుభవాలతో పాటు లింగ వివక్ష గురించి, తక్కువ కులం కారణంగా సమాజంలో చాలా మంది ఎదుర్కొన్న దోపిడీ గురించి రాయడం ప్రారంభించారు. ఆమె సమకాలీనులు అనేక మంది మగ దళిత రచయితలు ఉన్నప్పటికీ ఈ దృక్పథాన్ని బయటకు తీసుకువచ్చిన రచయితలలో ఆమె ఒకరు. అయితే 20 సంవత్సరాల పాటు తన భర్తకుగానీ, కుటుంబ సభ్యులకు తెలియకుండా అత్యంత రహస్యంగా ఆమె తన రచనలు చేసేది. ఎంతో మంది పిల్లలకు జన్మనిచ్చిన తర్వాత వారిని పెంచడం కోసం మెహర్‌లోని మహిళలు ఎదుర్కొన్న ఇబ్బందులను ఆమె తన రచనల్లో తెలియజేశారు. ఈమెపై బిఆర్ అంబేద్కర్ ప్రభావం ఎంతగానే ఉన్నదని చెప్పాలి. ఆమె 1938లో మహర్ దళిత కుటుంబంలో జన్మించారు. ఉన్నత కులంలో పుటిన్ట స్వాతంత్ర్య సమరయోధుడు, అంబేద్కరైట్ అయినటువంటి మోతీరావ్ పావాడేలను ఈమె వివాహం చేసుకున్నారు. చిన్నతనంలో పాఠశాలలో చదివేటప్పుడు తనతో పాటు చదువుకునే పిల్లలు, ఉపాధ్యాయులు ఈమెను కొట్టేవారు. ఎగతాళి చేసేవారు. అయినప్పటికీ తన తరగతిలో ఇప్పుడూ ఈమె అగ్రస్థానంలో ఉండేవారు. తక్కువ కులానికి చెందినదని పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు ఆమెకు ఉపాధ్యాయురాలిగా అవకాశం ఇవ్వలేదు. ఒక దళిత ఉపాధ్యాయురాలిని పాఠశాలలో చేర్చుకుంటే అగ్రకుల విద్యార్థులను కోల్పోవల్సి వస్తుందని వారి భావన. ఈ విషయంపై ఆమె అప్పటి ప్రధాన మంత్రి ఆమె పిఎం జవహర్‌లాల్ నెహ్రూను కలిస్తే ఆయన 250 రూపాయలు ఇచ్చి అప్పటి మహారాష్ట్ర ముఖ్యమంత్రి యశ్వంతరావు చవాన్‌ను కలవాలని సలహా ఇచ్చారు. సంస్కృతం బోధించే ఆమెకు ఉపాధ్యాయురాలిగా ముఖ్యమంత్రి పెద్దగా సహాయం చేయలేదు. పైగా పైచదువులను కొనసాగించాలని సలహా ఇవ్వడంతో ఆమె ప్రయత్నం చెవిటి వారి ముందు శంఖం ఊదినట్టుగా అయింది. అటువంటి సమయంలోనే తన పరిసరాల్లోని నిరుపేద పిల్లలకు పాఠాలు నేర్పించే మోతీరామ్‌తో పరిచయం, వివాహంతో ఆమె జీవితంలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఇంటిపేరు మారడంతో చాలా అవకాశాలు వచ్చాయి. అమరావతిలోని ప్రభుత్వ కళాశాలలో ఎన్నో ఏండ్లు ఉపాధ్యాయురాలిగా పని చేశారు. సంస్కృత విభాగానికి హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌గా వ్యవహరించారు. తర్వాత ఈమెను నాగ్‌పూర్ మహావిద్యాలయానికి పండిట్‌గా నియమించారు. ఈమె పుస్తకం ఆంథాస్పాట్/ థాట్ఫుల్ అవుట్‌బర్న్ (1981)లో లింగ, కుల వివక్ష కారణంగా దళిత మహిళలు ఎదుర్కొంటున్న దోపిడీని ప్రధాన వస్తువుగా తీసుకున్నారు. 'అంటరానివారి'గా సమాజం భావించే దళిత కుటుంబంలో జన్మించిన సుజాత గిడ్లా... 1990లో 26 సంవత్సరాల వయసులో న్యూయార్క్ వెళ్ళారు. అప్పటి వరకు ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలోని ఓ దళిత సమాజంలో పెరిగారు. చిన్నతనం నుండే ఈమె కుల వివక్షను అస్సలు భరించేవారు కాదు. అవకాశం వచ్చినప్పుడల్లా వివక్షను ప్రతిఘటించేవారు. వరంగల్‌లోని రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీలో ఎంఎస్సి ఫిజిక్స్ రెండవ సంవత్సరంలో ఉన్నప్పుడు జరిగిన ఓ సంఘటన దీనికి చక్కని ఉదాహరణ. తక్కువ కులం విద్యార్థులపై ఉన్నత కుల ప్రొఫెసర్ చూపిస్తున్న వివక్షకు వ్యతిరేకంగా అప్పట్లో జరిగిన సమ్మెలో పాల్గొన్న ఏకైక మహిళ ఈమె. ఆమె క్షయవ్యాధికి గురయ్యారు. మూడు నెలలు జైలు శిక్ష కూడా అనుభవించారు. ఆమె రచించిన 'యాంట్స్ అమాంగ్ ఎలిఫెంట్స్: యాన్ అన్‌టొచబుల్ ఫ్యామిలీ అండ్ ది మేకింగ్ ఆఫ్ మోడరన్ ఇండియా' అనే పుస్తకం ద్వారా పేదరికం వల్ల తన కమ్యూనిటీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పంచుకున్నారు. 2016 జనవరిలో పీహెచ్‌డీ విద్యార్థి రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్న సంఘటన కులవివక్ష వల్ల సమాజంలో జరుగుతున్న దారుణాల గురించి తీవ్ర చర్చలకు దారితీసింది. రోహిత్ మరణించిన మూడు రోజుల తర్వాత న్యూయార్క్‌లో జర్నలిస్ట్‌గా పని చేస్తున్న యెషికా దత్ ఫేస్బుక్ ద్వారా ఒక దళిత మహిళగా కుల సమస్యను తెరపైకి తీసుకువచ్చారు. ఆమె 'కమింగ్ అవుట్ దళిత్: ఎ మెమోయిర్' ద్వారా ఒక దళిత మహిళగా తన అనుభవాలను, తన గుర్తింపును దాచడానికి ఏర్పడ్డ పరిస్థితుల గురించి వివరించారు. అప్పటి నుండి రచయితగానే కాక ఓ సామాజిక కార్యకర్తగా కులం పేరుతో జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా సమానత్వం కోసం తన స్వరం కలిపారు. అలాగే ఆమె దళితులపై చూపుతున్న వివక్షను ప్రపంచానికి తెలియజేసేందుకు ఓ బ్లాగును కూడా ప్రారంభించారు. ఈ బ్లాగ్ ద్వారా దళితులు ఎలాంటి పరిమితులు లేకుండా తమ అనుభవాలను స్వేచ్ఛగా పంచుకోవచ్చు.

# పిల్లల్లో ఇమ్యూనిటీ పెరగాలంటే తీసుకోవాల్సిన ఆహార పదార్థాలివే..!!

సాధారణంగా పెద్దలతో పోలిస్తే పిల్లల్లో ఇమ్యూనిటీ పవర్ తక్కువగా ఉంటుంది. అందువల్లే పిల్లలు నిత్యం జబ్బుల బారిన పడుతూ ఉంటారు. వర్షాకాలం, శీతాకాలంలో పిల్లలను జ్వరం, దగ్గు, జలుబు ఎక్కువగా వేధిస్తూ ఉంటాయి. అయితే పిల్లలు ప్రతిరోజూ ఇమ్యూనిటీని పెంచే ఆహార పదార్థాలను తీసుకుంటే తక్కువగా రోగాల బారిన పడతారు. పిల్లలకు ప్రతిరోజూ క్యారెట్లను తినిపించాలి. క్యారెట్ల ద్వారా విటమిన్ ఎ, జింక్ సమృద్ధిగా లభిస్తాయి. బాదం, పిస్తాపప్పు, జీడిపప్పు, నట్స్ ఇమ్యూనిటీని పెంచి పిల్లలు బలంగా తయారయ్యేలా చేస్తాయి. జీడిపప్పు, పిస్తాపప్పు రోజూ తినే పిల్లలకు సంపూర్ణ పోషణ లభించడంతో పాటు వాళ్ళు అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశాలు తగ్గుతాయి. నిమ్మ జాతికి చెందిన పండ్లు సైతం పిల్లల్లో ఇమ్యూనిటీ పవర్ ను పెంచేందుకు ఎంతగానో సహాయపడతాయి. చిన్నారులు వారంలో ఒకసారైనా నారింజ, బత్తాయి లాంటి పండ్లను తీసుకోవాలి. ఈ పండ్ల ద్వారా పిల్లలకు వాళ్ల శరీరానికి అవసరమైన సి విటమిన్ పుష్కలంగా లభిస్తుంది. దీంతో వాళ్లు జ్వరం, దగ్గు, జలుబుతో పాటు ఇతర ఆరోగ్య సమస్యల బారిన పడే అవకాశాలు తగ్గుతాయి. పిల్లలకు ఖచ్చితంగా తినిపించాల్సిన ఆహార పదార్థాల్లో పెరుగు కూడా ఒకటి. శరీరంలోని చెడు బ్యాక్టీరియాను నాశనం చేయడంలో పెరుగు సహాయపడుతుంది.

# మీ వంట గదిలో జిడ్డు మరకలు ఉన్నాయా.. !!

## అయితే ఇలా చేయండి.. !!



చాలామంది ఆడవాళు వంట గదిని శుభ్రం చేసే విషయంలో చాలా ఇబ్బంది పడతారు. ఎందుకంటే ఆడవాళు ఇంటి మొత్తాన్ని శుభ్రం చేసింది ఒక పని అయితే వంటగది ఒక్క దాన్ని శుభ్రం చేసేది మరో పెద్ద పని. ఎందుకంటే వంట గది అంతా జిడ్డు పేరుకు పోయి ఉంటుంది. ఒక పక్క పొయ్యి మీద మరకలు, మరోపక్క గోడల మీద నూనె తాలూకు మచ్చలతో చూడడానికి ఎబ్బెట్టుగా ఉంటుంది. స్టవ్ మీద మొండి మరకాలు, నూనె జిడ్డు ఎక్కువగా ఉంటే వేడి నీటిలో , డిటర్జెంట్ పౌడర్ వేసి ఒక క్లోత్ ముంచి స్టవ్ ని ఆ వెనుక ఉండే గోడని కూడా తుడుచుకోవచు..ఒకవేళ స్టవ్ మీద బాగా జిడ్డు పట్టేసి ఉంటే ముందుగా గ్యాస్ స్టవ్ మీద వంటసోడా ను చల్లండి. ఆ తర్వాత నీటిలో డిటర్జెంట్ వేసి స్పాంజ్‌ను అందులో తడిపి స్టవ్‌ను శుభ్రం చేస్తే.దాని మీద పేరుకుపోయిన మరకలు, జిడ్డు పూర్తిగా తొలగిపోతాయి. ముందుగా జిడ్డు మరకలున్న చోట కొన్ని చుక్కల వెనిగర్ వేసి మూడు నిముషాల పాటు అలాగే నాననివ్వాలి. తరువాత దానిపై ఒక స్పాంజీ తీసుకుని తుడిస్తే మరకలు ఉరికనే పోతాయి. అలాగే ఇంకొక పద్ధతి గురించి తెలుసుకుందాం.. !!ముందుగా మొండి మరకలన్నీ ఒక గుడ్డతో వేడినీటి తో తుడిచేసి తరువాత బేకింగ్ సోడాని చల్లాలి. ఆ పైన నైలాన్ వస్త్రం లేదా ఒక స్క్రబ్బింగ్ స్పాంజీ తో దాన్ని గట్టిగా రుద్ది కొద్దిసేపటి తరువాత వేడినీటితో మళ్ళీ కడగాలి. అప్పుడు మార్బుల్ పై జిడ్డు తేలికగా పోతుంది. వంట గదిలో ఎక్కడైనా ఏమైనా మరకలు గా అనిపిస్తే ఇలా చేసి చుడండి. గిన్నెలు కడగడానికి ఉపయోగించే లిక్విడ్ లో బ్లీచ్ ఉండడం వలన కొన్ని రకాల మరకలను పోగొట్టడానికి సహాయపడుతుంది. ఈ ద్రావణాన్ని మరకల పై చల్లి స్పాంజీ తో రుద్ది కడిగేస్తే మరకలు తొలగిపోతాయి. అలాగే వంటగది లో వాడే నూనె డబ్బా యొక్క జిడ్డు పోవాలంటే కొంచెం వేడి నీటిలో గిన్నెలు కడగడానికి ఉపయోగించే లిక్విడ్ వేసి కడిగితే జిడ్డు తొలగిపోతుంది. అలాగే వంటగది స్లాబ్ పై ఉన్న జిడ్డైన గ్రీజు మరకలను తొలగించడానికి, మీరు కొన్ని నిమ్మరసమును పిచికారీ (స్ప్రే) చేయవచ్చు. టీ పాత్రలను శుభ్రం చేయడానికి, చెత్త బుట్టల నుండి వచ్చే చెడు వాసనను నిర్మూలించడానికి దీనిని వాడాలి. చూసారు కదా లేడీస్.. !! ఇంకెందుకు ఆలస్యం మీ చేతికి పని పెట్టండి.. మీ వంట గదిని శుభ్రం చేసేయండి.. !! .

## కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్‌పూరీని కలిసిన కేశినేని నాని



ఢిల్లీ (ప్రజాపాలన) : కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్‌పూరీని టీడీపీ ఎంపీ కేశినేని నాని కలిశారు. స్ట్రామ్ వాటర్ డ్రైనేజ్ పనుల నిధులు విడుదల చేసేలా ఏపీ ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని కేశినేని నాని కోరారు. విజయవాడలో చిన్నపాటి వర్షానికే నీట మునిగే పరిస్థితి ఉందన్నారు. స్ట్రామ్ వాటర్ డ్రైనేజ్ నిర్మాణం కోసం తన అభ్యర్థన మేరకు 2015లో వెంకయ్యనాయుడు రూ.460 కోట్ల నిధులు మంజూరు చేశారని గుర్తుచేశారు.

ఆ నిధులతో 2019 వరకు 55 శాతం పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆ నిధుల నుంచి పైసా ఖర్చు పెట్టలేదన్నారు. స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణ పనులను ముందుకు సాగనివ్వడం లేదని పేర్కొన్నారు. మిగిలిన 45 శాతం పనులు పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు.

## విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ జరగదు: మంత్రి బాలినేని



అమరావతి (ప్రజాపాలన) : విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ జరగదని మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. విద్యుత్ మీటర్ల బిగింపుతో రైతులపై ఎలాంటి భారం ఉండదని, ఉచితంగానే రైతులకు విద్యుత్ మీటర్లను బిగిస్తామన్నారు. విద్యుత్ మీటర్లపై టీడీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని తప్పుబట్టారు. కేంద్రం తెచ్చిన విద్యుత్ బిల్లును వ్యతిరేకిస్తున్నాం..దీనిపై లేఖ రాశామని తెలిపారు. రాయలసీమ థర్మల్ ప్లాంట్ విక్రయించడం లేదన్నారు. విద్యుత్ ఉద్యోగుల డిమాండ్లపై సంఘాలతో చర్చించామని, కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగుల క్రమబద్ధీకరణను పరిశీలిస్తున్నామని బాలినేని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు విద్యుత్ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో మంత్రి బాలినేని శ్రీనివాస్ చర్చలు ముగిశాయి. సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని ఉద్యోగ సంఘ ప్రతినిధులకు మంత్రి హామీ ఇచ్చారు. విద్యుత్ ఉద్యోగుల అపరిష్కృతంగా ఉన్న డిమాండ్ల ఆందోళనపై ప్రభుత్వంతో నాలుగు గంటల పాటు చర్చలు జరిగాయి.

## ఆపరేషన్ ముస్కాన్లో 640 మంది గుర్తింపు

**పి.వెంకటరామిరెడ్డి , కర్నూలు రేంజ్ డిఐజి**



కర్నూలు క్రైం (ప్రజాపాలన) : రాష్ట్ర డిజిపి గౌతమ్ సవాంగ్ ఆదేశాల మేరకు కర్నూలు రేంజ్ డిజపి వెంకటరామి రెడ్డి, కర్నూలు జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లిలు బుధవారం కర్నూలు పట్టణంలో ఆపరేషన్ ముస్కాలో పాల్గొన్నారు. ఈ మేరకు కర్నూలు టు టౌన్ పిఎలో రిస్క్యూ చేయబడిన బాలలతో డిఐజి, జిల్లా ఎస్పీ, మాట్లాడి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి సరైన ఆధారాలతో అప్పగించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిఐజి పి.వెంకటరామిరెడ్డి, జిల్లా ఎస్పీ మాట్లాడారు. ఆపరేషన్ ముస్కాన్ కోవిల్ 19 కార్యక్రమాన్ని రోజుల పాటు చేపడుతున్నానున్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటి, బసిడిఎస్, లేబర్ డిపార్ట్మెంట్‌తో కలిసి పోలీసులు ఉదయం నుండి సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. ఆపరేషన్ ముష్కాన్ లో భాగంగా 117 పోలీసు టీమ్ పని చేస్తున్నాయన్నారు. ఉదయం వరకు మాత్రమే 326 మందిని రక్షించామన్నారు. ఆరోగ్య సమస్యలున్న పిల్లలకు కోవిడ్ 19 టెస్టులు చేయిస్తున్నామన్నారు. రక్షించిన పిల్లలకు తల్లిదండ్రులుంటే కౌన్సిలింగ్ నిర్వహించి వారికి అప్పగిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు లేని పిల్లలను హెమ్స్ కి తరలిస్తున్నామన్నారు. ఏ ప్రాంతం నుండి వచ్చారో పిల్లల వివరాలను నమోదు చేనున్నామన్నారు. గతంలో జరిగిన కోవిడ్ 19, ఆపరేషన్ ముస్కాన్ లో 735 బాలలను రక్షించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో కర్నూలు జిల్లా నిలిచిందన్నారు.

12 సంవత్సరాలు తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు కరోనా ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, కోవిడ్ టెస్టులు చేయించే ఉద్దేశ్యంతోనే ఆపరేషన్ ముస్కాన్ చేపడుతున్నామని అన్నారు. బాలలను ఫ్యాక్టరీలు, హెూటల్స్, పెట్రోల్ బంక్స్, ఇటుక పరిశ్రమలు, మెకానిక్ షాపులు మరియు ఇతర వ్యాపార ప్రాంతాలలో బాలకార్మికులుగా పని చేయించుకునే షాపుల యజమానులపై చట్ట రీత్యా చర్యలు తీసుకుని కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డిజిపి కమాండ్ కంట్రోల్ నుండి రక్షించిన పిల్లలకు పర్యవేక్షణ ఉంటుందన్నారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల బాధ్యతగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పట్టణ డిఎస్పీ వెంకట్రామయ్య సిఐలు మహేశ్వరెడ్డి, ఎ శ్రీనివాసరెడ్డి, విక్రమ సింహ, బసిడిఎస్ డి సి పి ఓ శారద, పిఓ దీపా రాణి, సోషల్ వర్కర్ నరసింహులు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుందరయ్య పాల్గొన్నారు.

## 103 మంది బాల కార్మికులకు విముక్తి



పలమనేరు (ప్రజాపాలన) : ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా రాజశ్రీ రాష్ట్ర డిజిపి ఉత్తర్వుల మేరకు,రాజశ్రీ చిత్తూరు జిల్లా ఎస్పీ. ఆదేశాల మేరకు,రాజశ్రీ పలమనేరు ఎన్.డి.పి.ఓ. ఆధ్వర్యంలో బుధవారం ఉదయం పలమనేరు,సబ్-డివిజన్ పరిధిలోని ఇన్స్‌పెక్టర్లు, సబ్ -ఇన్స్పెక్టర్లు మరియు పోలీసు సిబ్బంది చే నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 103 మంది చిన్నారులకు విముక్తి లభించింది.

పలమనేరు, సబ్ డివిజన్ స్థాయిలోను వీధుల వెంబడి తిరుగుతున్న మరియు కూలీ పనులు చేస్తున్న చిన్నారులను స్థానిక పోలీస్ స్టేషన్ల కు తరలించి, వారికి కోవిడ్ పరీక్షలు మరియు వైద్య పరీక్షలను నిర్వహించి అనంతరం ఆ చిన్నారులను వారి తల్లిదండ్రులుకు అప్పగించడమైనది.

## బెరైటీస్ ప్రాజెక్టు నిర్వాసిత గ్రామస్థులకు... చట్టప్రకారమే పరిహారం, పునరావాసం !

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఎం.గౌతమి**




రాజంపేట, అక్టోబర్ 28 (ప్రజాపాలన) : కొత్త భూసేకరణ చట్టం 30/ 2013 ప్రకారం.. మంగంపేట బెరైటీస్ ప్రాజెక్టు నిర్వాసిత గ్రామస్థులకు పరిహారం, పునరావాసం (ఆర్ అండ్ ఆర్) కల్పిస్తామని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. ఏపీఎండిసి మంగంపేట బెరైటీస్ మైనింగ్ ప్రాజెక్టు విస్తరణకు సంబంధించి.. కాపుపల్లి, అరుందతివాడ, హరిజనవాడల నిర్వాసిత గ్రామస్థులకు పునరావాసం, పరిహారం అందించే విషయమై.. బుధవారం ఓబులవారిపల్లె మండల పరిధిలోని కాపుపల్లెలో గ్రామ సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంచార్జి కలెక్టర్ గౌతమితో పాటు.. ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, రాజంపేట సబ్ కలెక్టర్ కేతన్ గార్గ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గౌతమి మాట్లాడుతూ.. గతంలో మంగంపేట బెరైటీస్ ప్రాజెక్టు విస్తరణ కోసం.. భూ సేకరణ చేపట్టేందుకు స్థానికుల నుండి వచ్చిన దాదాపు 800లకు పైగా అర్జీలన్నింటినీ పరిశీలించడం జరిగిందన్నారు. ఈ అంశంకు సంబంధించి.. ఏపీఎండిసి ప్రభావిత ప్రాంతం అయిన మంగంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కాపుపల్లి, అరుందతివాడ మరియు హరిజనవాడలకు చెందిన గ్రామస్థులకు పునరావాసం, పరిహారం చెల్లించేందుకు ఆయా గ్రామస్థుల నుండి అభిప్రాయాలను సేకరించేందుకు ఈ రోజు గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏపీఎండిసి బాధిత గ్రామస్తులకు గతంలో ఇచ్చిన పరిహారానికి రెండింతలు అదనంగా పరిహారం అందించడంతో పాటు.. వారికి పునరావాసం కూడా కల్పించడం జరుగుతోందన్నారు. బాధితులకు పరిహారం మొత్తంతో పాటు.. వారు నివసించేందుకు పునరావాస కాలనీలు నిర్మించి అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పించి ఒక సంపూర్ణమైన గ్రామంగా తీర్చిదిద్ది ఇవ్వడం జరుగుతోందన్నారు. అలా కాకుండా.. ఒకవేళ ఎవరైనా ఇతర ప్రాంతాలకు వెళ్లి స్థిరపడాలనుకున్న వారికి.. వన్ టైం సెటిల్మెంట్ ద్వారా రూ.7 లక్షల మొత్తాన్ని పరిహారంగా చెల్లించే అవకాశం కూడా ఉందన్నారు. ఈ గ్రామసభ ద్వారా గ్రామస్థుల అభిప్రాయాలు, సలహాల ప్రకారం.. అందుకు సంబంధించిన ముసాయిదా జాబితాను సిద్ధం చేయడం జరుగుతుందని, అందులో ఆయా గ్రామస్థులను కుటుంబ సభ్యుల వారీగా వివరాలు అధికారులకు అందజేయాలన్నారు. కుటుంబ సభ్యుల వివరాలు, వివాహం అయిన పిల్లల వివరాలు.. తదితరాలను ఆ జాబితాను పరిశీలించి చివరగా సోసియో ఎకనామిక్ సర్వేలో తుది జాబితాను విడుదల చేయడం జరుగుతుందన్నారు. కుటుంబ సభ్యుల వివరాలలో ఏవైనా తప్పులుంటే.. సరిదిద్దుకునేందుకు 15 రోజుల గడువు కూడా ఇస్తున్నామన్నారు. ఈ రెండు అంశాలకు సంబంధించి తమ అభిప్రాయాలను, అభ్యంతరాలను తెలియజేస్తే.. నోటిఫికేషన్ విడుదల చేసేలోపు చట్ట ప్రకారంగా వారి సమస్యలను పరిశీలించడం జరుగుతోందన్నారు. గ్రామస్థుల అభిప్రాయాలను స్వీకరించిన అనంతరం ఇంచార్జి కలెక్టర్ గౌతమి మాట్లాడుతూ.. భూ సేకరణ క్రింద ఇళ్ళు, ఇతర నిర్మాణాలు కోల్పోతున్న గ్రామస్థులకు కొత్త భూసేకరణ చట్టం 30/2013 ప్రకారం అన్ని రకాల పరిహార చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఇప్పటికే అందుకు సంబంధించిన అన్ని రకాల చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. కోవిడ్ ప్రభావం కారణంగా కొంత ఆలస్యం జరిగిందన్నారు. ఇప్పటికే ఆర్ అండ్ బి శాఖ వారు నిర్మాణాలకు సంబంధించిన స్ట్రక్చరల్ ఎస్టిమేట్స్ అన్ని కూడా.. తయారు చేయడం జరిగిందన్నారు. రైతులకు సంబంధించి కోల్పోయిన బోర్లు, చెట్లు, షెడ్లు తదితర అన్నిరకాల ఎస్టిమేట్స్ కూడా వేయడం, నోటిఫై చేయడం జరిగిందన్నారు. సంబందిత జాబితాలను కూడా ఆయా గ్రామ సచివాలయ కార్యాలయాల్లో అంటించడం జరిగిందన్నారు. ఇంకనూ ఏవైనా అభ్యంతరలుంటే.. మరో 15 రోజుల్లో అందజేయవచ్చని గ్రామ సభలో ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ... గత పదేళ్లుగా మంగంపేట బెరైటీస్ ప్రాజెక్టు అభివృద్ధిలో భాగంగా.. స్థానికులు అనేక సమస్యలను ఎదుర్కొన్న విషయం తెలిసిందేనన్నారు. ప్రస్తుతం మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. మంగంపేట ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాల గ్రామస్థులందరికీ సంపూర్ణ ఆరోగ్యకర వాతావరణ పరిసరాలతో.. పునరావాస కాలనీలను నిర్మించేందుకు ప్రత్యేక శ్రద్ధతో ఉన్నారన్నారు. ఆ దిశగా జిల్లా కలెక్టర్, జేసీ, సబ్ కలెక్టర్లు ఎంతో ప్రాధాన్యతతో భూసేకరణ పనులు చేపట్టారన్నారు. గ్రామస్థులకు పరిహారం, పునరావాస వసతులకు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. భూసేకరణకు సంబంధించి ప్రభుత్వ పాలసీ, నూతన చట్టాలకు అనుగుణంగా.. భాదితులకు న్యాయం చేసే దిశగానే జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. ఈ విషయాన్ని గ్రామస్థులు గుర్తించాలన్నారు.

ప్రస్తుతం ప్రధానంగా కాపుపల్లి, అరుంధతి వాడ, హరిజనవాడ లకు పరిహారం పునరావాసం కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కేవలం పునరావాస గ్రామాలకే కాకుండా మండల పరిధిలో బెరైటీస్ ప్రభావిత పరిసర గ్రామలన్నింటికీ.. కూడా తాగునీరు, రోడ్లు, విద్యుత్, పాఠశాలలు, ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలు తదితర అన్నిరకాల సౌకర్యాలు సమకూర్చి, చక్కటి నివాసయోగ్యమైన వాతావరణాన్ని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. రాజంపేట సబ్ కలెక్టర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ... మంగంపేట బెరైటీస్ ప్రాజెక్టు ప్రభావిత గ్రామస్థులకు పరిహారం, పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం రెండు విధానాలను అమలు చేసేందుకు అవకాశం కల్పిస్తోందన్నారు. అందులో మొదటిది.. ఒక్కో కుటుంబానికి వన్ టైం సెటిల్మెంట్ ద్వారా.. రూ. 7 లక్షల శాశ్విత పరిష్కారం కాగా.. రెండవది ఒక్కో కుటుంబానికి రూ.4 లక్షల పరిహారంతో పాటు ఐదు సెంట్ల స్థలం పట్టా, మౌలిక సదుపాయాల కల్పన చేపట్టడం జరుగుతోందన్నారు. అందుకు సంబంధించి ఆయా గ్రామ సచివాలయాల్లో.. లబ్ధిదారుల కుటుంబాల జాబితాను ప్రదర్శించడం జరిగిందన్నారు. ఇంకా ఏవైనా అభ్యంతరాలుంటే.. గ్రామసభ అనంతరం 15 రోజుల్లోగా.. సమర్పించాలని ఆయన గ్రామస్తులను కోరారు. ఈ గ్రామ సభలో స్థానిక తహశీల్దారు, ఆర్ అండ్ బి శాఖ, పీఆర్, ఇంజనీరింగ్ అధికారులు, ఏపీఎండిసి, రెవెన్యూ అధికారులు, మంగంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కాపుపల్లి, అరుందతివాడ మరియు పారిజనవాడ గ్రామ ప్రజలు, పెద్దలు తదితరులు హాజరయ్యారు.

## ఆధార్ కార్డుల డేటా మార్పిడి చేసే ముఠా గుట్టు రట్టు

- డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి, జిల్లా ఎస్పీ
- జిల్లా వ్యాప్తంగా మొత్తం 30 మంది అరెస్టు
- ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పేరిట మోసాలు
- ఆపరేటర్లదే కీలక పాత్ర, వేల సంఖ్యలో లబ్ధిదారులు



కర్నూలు క్రైం (ప్రజాపాలన) : కర్నూలు జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక నిఘాతో ఆధార్ కార్డుల డేటా మార్పిడి చేస్తున్న ముఠా గుట్టు రట్టు చేసింది. ఈ మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి వివరాలు వెల్లండించారు.జిల్లా వ్యాప్తంగా వచ్చిన సమాచారం మేరకు ప్రత్యేక బృందాలతో నిఘా వేయడం జరిగిందన్నారు. దాదాపుగా జిల్లాలో ఆధార్ నందు డేటా మార్పిడి చేస్తున్న 20 మంది నిర్వాహకులు, ఆపరేటర్లను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వివరాల్లో కెళితే ప్రభుత్వ సంక్షేమ పథకాలు జగనన్న చేయూత, ఆసరా, వైయస్ పెన్సన్, నేతన్న నేస్తం వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అర్హులై లబ్ది పొందుటకు అధిక డబ్బులు తీసుకుని ఆధార్ కార్డులలో పుట్టిన తేదీలు మార్పిడి చేస్తున్నారన్నారు. అలాగే పాన్ కార్డు లేని వారికి నకిలీ పాన్ కార్డు సృష్టించడం ఫోటోషాప్, మైక్రోసాఫ్ట్ పెయింట్ లో డేటాను ఎడిట్ చేస్తున్నారని అన్నారు. కార్డులు ఆధారం చేసుకుని ఆధార్ కార్డులలో పుట్టిన తేది మార్చుతూ మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఇందులో కొందరు దళారులను ఏర్పాటు చేసుకుని ఏజెంట్ల ద్వారా రూ.5 వేలు, నుండి రూ.6 వేలు తీసుకుని కార్డులు మార్పిడి చేయడం జరిగిందని అన్నారు. ఒక్కో దళారి 100 మంది పైగా అప్లికేషన్ లు మార్పిడి చేశారన్నారు.

ఈ విధంగా జిల్లాలో వేల సంఖ్యలో కార్డులు మార్పిడి చేస్తున్నట్లు తెలిసిందన్నారు. ఇంకా దర్యాప్తు ప్రాథమిక స్థాయిలో చేశామన్నారు. ఈ దర్యాప్తులో 10 సచివాలయాలలో 200 అప్లికేషన్స్ వరకు మోసాలకు పాల్పడినట్లు తెలిసిందన్నారు. అలాగే పత్తికొండ రూరల్ సర్కిల్ పిఎస్ పరిధిలో 14 మందిని అరెస్టు చేశామన్నారు. గతంలో ఇదే కేసులో 8 మంది అరెస్టు చేసినట్లు రికార్డులో ఉందన్నారు. నందవరం పిఎ లో ఇద్దరు, ఆదోని 3 టౌన్ పిఎస్ లో 4 మంది, ఆదోని 2 టౌన్ పిఎస్ లో 14 మంది, బనగాన పల్లె సర్కిల్ పిఎస్ లో 5 మంది, ఇలా మొత్తంగా 30 మందిని అరెస్ట్ చేశామని చెప్పారు. అరెస్ట్ చేసిన వారిలో కోసిగి, కొతాళం, ఆదోని, పత్తికొండ, పెద్దతుంబంకం ప్రాంతాలకు చెందిన వారిలో కె. రామంజనేయులు, ప్రసాద్ , చంద్రశేఖర్, రామంజనేయులు బోయ వీరేష్, రవి, మల్లప్ప హనుమంతరెడ్డి, హేమంత్ రెడ్డి వెంకటేష్, అయ్యన్న, రమేష్, బాలప్ప నగేష్, ఎమ్మిగనూరుకు చెందిన వీరేష్. పెద్ద కడుబూరుకు చెందిన విజయ్ మోహన్ రెడ్డి ఇస్వీ గ్రామానికి చెందిన మా భాష, ఆదోని టౌన్ కు చెందిన సత్యనారాయణ, మహమ్మద్ ఆలీ, పి.హుస్సేన్, అరవింద్, రాజు, షేక్షావలి, ఐశ్వర్య అవుకు బనగానపల్లె, తాడిపత్రి, పాణ్యం, గుంతకల్లు పట్టణాలకు చెందిన ఉప్పరి మద్దిలేటి, చాకలి నాగరాజు, కావలి రామాంజినేయులు, అప్పల్ రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి , పోలూరు పుల్లయ్య, వర మహేంద్రలు ఉన్నట్లు పేర్కొన్నారు. వారి నుండి ల్యాప్ టాప్, స్కానర్స్ ప్రింటర్, ఐరిష్ తంబ్ స్కానర్స్, కెమెరా, అప్లికేషన్స్, ఆధార్ సెంటర్ పరిమిషన్ పత్రం సేజ్ ఇతర పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు ఇంకా కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపియస్ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ , సిఐలు సురేష్ బాబు, పి . శ్రీరాములు, మహేశ్వరరెడ్డి ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏస్ ఏస్ సి జెఈ పరీక్షలు

వేటపాలెం (ప్రజాపాలన) : స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజి కళాశాలలో బుధవారం ఏస్ ఏస్ సి వారి ఆధ్వర్యంలో జూనియర్ ఇంజనీర్ పరీక్షలను కోవిడ్ నిభందనలు పాటిస్తూ ఆన్ లైన్ పద్ధతిలో నిర్వహిచడం జరిగిందని కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్ వి రమణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పొగడదండ రవికుమార్ మాట్లాడుతూ స్టాఫ్ సెలెక్షన్ సర్వీసెస్ వారి ఆధ్వర్యంలో జరిగే ఈ పరీక్షలు తమ కళాశాలలోని టిసిఎస్ ఇయాన్ సెంటర్లో ఆన్ లైన్ ఎ ౕ ద ౕ ధ తి ల ో నిర్వపి ా % శీ % చినట్లు తెలియచేసారు. బుధవారం జరిగిన పరీక్షలకు 288 అభ్యర్ధులకు గాను 95 మంది హాజరయ్యరన్నారు. ఈ పరీక్షలు అక్టోబర్ 30 వరకు జరుతాయన్నారు.

## మాట్లాడే అవకాశం ఈ ప్రభుత్వ ఇవ్వలేదు



అమరావతి (ప్రజాపాలన) : ఎన్నికల కమిషన్ స్వయం ప్రతిపత్తి గల సంస్థ అయినా మట్లాడే అవకాశం కూడా ఈ ప్రభుత్వం ఇవ్వలేదని ఏపీ టీడీపీ అధ్యక్షులు అచ్చెన్న అన్నారు. ఆనాడు ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి, దౌర్జన్యానికి దిగారన్నారు. ఆ సమయంలో అధికార పార్టీ చాలా స్థానాలను ఏకగ్రీవం చేసుకుందని ఆరోపించారు. ఎన్నికలను వాయిదా వేయడాన్ని రాష్ట్ర ప్రజలు స్వాగతించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి విచిత్రమైన వ్యక్తి అని, సభ్యసమాజం సిగ్గుపడేలా ఎన్నికల కమిషనర్‌ను కులం పేరుతో దూషించారని విమర్శించారు. కరోనా క్రమంగా తగ్గుముఖం పడుతుంటే ఇప్పుడు ఎన్నికలు వద్దంటున్నారన్నారు. ప్రాంతాలు, కులాల మధ్య తగాదాలు సృష్టించడం, సంక్షేమం లేకపోవడంతో, ఈ సమయంలో ఎన్నికలు పెడితే దెబ్బతింటామని వైసీపీ భావిస్తోందన్నారు. ఎన్నికలకు తాము సిద్ధమని, కేంద్ర బృందాలతో ఎన్నికలు నిర్వహించాలని ఎస్ఈసీని కోరామని అచ్చెన్న అన్నారు. నామినేషన్ ఆన్ లైన్‌లో ఫైల్ చేసే అవకాశం ఇవ్వాలన్నామన్నారు. ఎన్నికల సందర్భంగా అధికారులపై తీసుకున్న చర్యలు అమలు చేయాలని కోరామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఇక్కడ నోటిఫికేషన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. కోవిడ్ నిబంధనలు పాటించి ఎన్నికలు నిర్వహించాలని తెలిపామన్నారు.

# స్ట్రోక్ ప్రభావంతో అవయవాలు బలహీనపడతాయి



విశాఖపట్నం (ప్రజాపాలన) : ఏ రకమైన స్ట్రోక్ ప్రభావంతోనైనా అవయవాలు బలహీనపడతాయి, రక్తప్రసారం తగ్గడం వల్ల మెదడులో కొన్ని భాగాల పనితీరు దెబ్బతిని, కొన్నిసార్లు పక్షవాతానికి దారితీస్తుంది. అమెరికా వాసుల కంటే భారతీయులకు స్ట్రోక్ వచ్చే ముప్పు ఎక్కువని 2017లో ఐసీఎంఆర్ నిర్వహించిన సర్వేలో తేలింది. ప్రతి లక్ష మంది భారతీయుల్లో 105-152 స్ట్రోక్ కేసులు ఉంటున్నాయనీ అందులో చెప్పారు. ప్రతి నిమిషం ముగ్గురు భారతీయులకు స్ట్రోక్ వస్తోంది. స్ట్రోక్ అనేది మెదడులో రక్తనాళాలను ప్రభావితం చేసే వ్యాధి. మెదడుకు ఆక్సిజన్, పోషకాలను తీసుకెళ్లే రక్తనాళంలో గడ్డల వల్ల అవరోధం ఏర్పడినప్పుడు (ఇషెమిక్ స్ట్రోక్), లేదా బద్దలైనప్పుడు (హెమరేజిక్ స్ట్రోక్) మెదడులో ఆ ప్రభావిత ప్రాంతం చచ్చిపోతుంది. ప్రవహిస్తున్న గడ్డ వల్ల ఒక్కోసారి చిన్నస్థాయి లేదా తాత్కాలిక ఇషెమిక్ స్ట్రోక్ కూడా రావచ్చు. అంటే తాత్కాలికంగా రక్తసరఫరా ఆగుతుంది. ఇప్పటికే స్ట్రోక్ ఎక్కువగా ఉండటంతో, వాటిని ఎలా నివారించచ్చో చూద్దాం: 1. బీపీని అదుపులో ఉంచుకోండి: హైబీపీ వల్ల స్ట్రోక్ వచ్చే ముప్పు ఎక్కువ. బీపీని ఎప్పుడూ 140/90 లోపల ఉంచుకోవాలి. జంక్‌ఫుడ్, శాచ్యురేటెడ్ ఫాట్, ఉప్పు వాడకం తగ్గించడం ముఖ్యం. రోజుకు నాలుగైదుసార్లు పండ్లు, కూరగాయలు తినేందుకు ప్రయత్నించండి. 2. ఊబకాయం తగ్గించండి: శరీరంలో కొవ్వు శాతం పెరిగితే స్ట్రోక్ ముప్పు ఉంటుంది. తగినంత బరువే ఉండేలా చూసుకుంటే బీపీ, మధుమేహాలు రాకుండా నిరోధించవచ్చు. స్ట్రోక్ రావడానికి ఈ రెండూ ముఖ్యకారణాలు. బాడీమాస్ ఇండెక్స్ (బరువు, ఎత్తు నిష్పత్తి) 25 లోపల ఉండాలి. పెరిగితే మీ వైద్యుడిని, డైటీషియన్‌ను సంప్రదించండి. 3. వ్యాయామం రోజూ చేయండి: స్ట్రోక్ నిరోధానికి వ్యాయామం తప్పనిసరి. దానివల్ల రక్తనాళాల్లో రక్తసరఫరా బాగుండి, గడ్డలు ఏర్పడే ప్రమాదం తగ్గుతుంది. దాంతోపాటు స్ట్రోక్ రావడానికి దారితీసే ఇతర సమస్యలనూ నిరోధిస్తుంది. రోజుకు 30 నిమిషాలు వ్యాయామం చేస్తే రక్తనాళాలు బాగుంటాయి. రోజూ చేయలేకపోతే రాత్రి భోజనం తర్వాత అరగంటల నడవండి. 4. మద్యపానం తగ్గించండి: రోజుకు ఒక పెగ్గు మాత్రమే తాగితే ముప్పు తగ్గుతుంది గానీ రెండు అయితే స్ట్రోక్ వచ్చే అవకాశం ఎక్కువని పరిశోధనలు చెబుతున్నాయి. 5. రక్తనాళాల వికంపనానికి చికిత్స తీసుకోండి: రక్తనాళాల వికంపనం వల్ల గుండె కొట్టుకునే వేగం అపసవ్యంగా మారి, రక్తం గడ్డకట్టే అవకాశం పెరుగుతుంది. ఈ గడ్డ మెదడులోకి వెళ్లి స్ట్రోక్ వస్తుంది. ఈ వికంపనాన్ని చాలా తీవ్రంగా పరిగణించాలని, దానివల్ల స్ట్రోక్ వచ్చే ముప్పు ఐదురెట్లు పెరుగుతుందని హార్వర్డ్ మెడికల్ బులెటిన్ చెబుతోంది. ఊపిరి సరిగా అందకపోవడం, గుండె వేగంగా కొట్టుకోవడం కనిపిస్తే వెంటనే కార్డియాలజిస్టును సంప్రదించి చికిత్స తీసుకోవాలి. 6. వ్యాధి నియంత్రణ: బీపీ, షుగర్ పెరగడం వల్ల రక్తనాళాలపై ప్రభావం పడి, గడ్డలు ఏర్పే అవకాశం పెరుగుతుంది. ఇప్పుడు చైనా తర్వాత భారతదేశంలోనే మధుమేహ బాధితులు ఎక్కువగా ఉన్నారు. 7. సిగరెట్లు మానేయండి: పొగ తాగడం వల్ల రక్తం గట్టిబడి రక్తనాళాల గోడల్లో ఫలకాలు ఏర్పడతాయి. అవి స్ట్రోక్ అవకాశాన్ని పెంచుతాయి. స్ట్రోక్‌ను గుర్తించడానికి ఫాస్ట్ కీలకం. అమెరికాకు చెందిన నేషనల్ స్ట్రోక్ అసోసియేషన్ స్ట్రోక్‌ను సులభంగా గుర్తించే మార్గం చెప్పింది - "బి.ఇ.ఎఫ్.ఎ.ఎస్.టి." బి: బ్యాలెన్స్ విషయంలో ఏమైనా కష్టంగా అనిపిస్తోందా ఇ: ఒకటి లేదా రెండు కళ్లలో చూపు తగ్గిందా ఎఫ్: నవ్వినప్పుడు మీ ముఖంలో ఒకవైపు వేలాడినట్లు అవుతోందా ఎ: మీ చేతులు ఎత్తడం కష్టంగా ఉందా ఎస్: మాట అస్పష్టంగా వస్తోందా టి: మీ విషయంలో లేదా మరెవరి విషయంలోనైనా ఈ లక్షణాలు గమనిస్తే వెంటనే వైద్యుడి వద్దకు వెళ్లాలి. స్ట్రోక్ మరికొన్ని లక్షణాలు ఇవీ: శరీరంలో ఒకవైపు బలహీనంగా ఉండటం ముఖంలో తిమ్మిరి తీవ్రమైన తలనొప్పి శరీరం మొత్తం తిమ్మిరిగా అనిపించడం, జలదరింపు నడక తీరు మారడం ప్రస్తుత కరోనా మహమ్మారి సమయంలో, రోగకారకాల్లో రక్తనాళాల ప్రభావం కూడా కనిపిస్తోంది. అలాగే, కొవిడ్ సమయంలోను, ఆ తర్వాత కూడా చాలామందిలో స్ట్రోక్ వస్తోంది. ఈ మహమ్మారి సమయంలోనే నేను స్వయంగా కొవిడ్ ఉన్న, తగ్గిన 25 మందికి స్ట్రోక్ చికిత్స చేశాను. ఈసారి ప్రపంచ స్ట్రోక్ డే ఇతివృత్తం ప్రజల్లో ప్రతి నలుగురిలో ఒకరికి స్ట్రోక్ రావచ్చు. కానీ, చురుగ్గా ఉంటే ముప్ఉ తగ్గుతుంది. అందుకే వైద్యులు ప్రజలను జాయిన్ ద మూవ్‌మెంట్‌లో చేరాలని కోరుతున్నారు. అక్టోబర్ 29న ప్రపంచ స్ట్రోక్ డే సందర్భంగా ప్రపంచంలోనే అతిపెద్ద డాన్స్ చైన్‌లో భాగం కావాలని అంటున్నారు.

# ఇతర కార్యకర్తలను ఢిల్లీకి తీసుకెళ్లిన భారతీయ జనతా పార్టీ



విశాఖపట్నం (ప్రజాపాలన) : భారతీయ జనతా పార్టీ జిల్లా సీనియర్ కార్యకర్తలు రాంబిల్లి మండలం నిర్వాసితుల ప్యాకేజీ కోసం 11 గ్రామాల బిజెపి ఇతర కార్యకర్తలను ఢిల్లీకి తీసుకెళ్లిన భారతీయ జనతా పార్టీ జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు ధర్మాల పరః గోవిందరెడ్డి ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీ పి వీ ఎన్ మాధవ్ సమక్షంలో ఢిల్లీకి వెళ్లడం జరిగింది జిల్లా ప్రధాన కార్యదర్శి బి వి ఎం వర్మ సీనియర్ నాయకులు ఉమ్మడి భాస్కరరావు నాగ మంత్రి శ్రీనివాసరావు ఉమ్మడి వెంకటేశ్వర్లు ఎర్రి పెల్లి నూకరాజు తేలు కోదండ రావు కారే రాముడు సేన కలవలపల్లి ప్రెసిడెంట్ గ్రామ జల్లి సత్యనారాయణ కేంద్ర రక్షణ శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కొత్తపేట సేన కలవలపల్లి గోవిన్దపాలెం వాడ రాంబిల్లి కొత్తపట్నం వాడ నరసాపురం బంగారమ్మ పాలెం కొండల పిసినిగొట్టు అనుపాలెం వేలుపు గుండుపాలెం కొప్పు గుండుపాలెం గ్రామాల ప్యాకేజీ గురించి మాట్లాడటం జరిగింది దీనికి మంత్రివర్యులు స్పందించి న్యాయం కల్పిస్తాం అన్నారు.

## రైతుభరోసా కేంద్రంలో 'వరి వంగడాల' పంపిణీ



గుడ్లూరు (ప్రజాపాలన) : గుడ్లూరు మండలం లోని గుళ్లపాలెం గ్రామంలోని రైతుభరోసాకేంద్రం లో ఆయకట్టు రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయధికారిని గీతాప్రకాష్ రైతులు అందరూ వరి నారుమళ్లు ఏర్పాటు చేయాలని కోరారు. సకాలంలో రైతు భరోసా కేంద్రానికి వచ్చి విత్తనాలు తీసుకోవాలని కోరారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం



విశాఖపట్నం (ప్రజాపాలన) : అగనంపూడి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం బ్రేక్ ఫెయిలై ఆటో, ద్విచక్ర వాహనమును ఢీకొట్టిన ట్రావెల్ బస్, విజయవాడ నుండి విజయనగరం వెళ్తున్న బస్, నలుగుర్కి గాయాలు, ఆసుపత్రికి తరలించిన స్థానికులు.

## మల్కాపురం హుద్ హుద్ కాలనీలో దారుణం

**కన్న తండ్రే కూతురుపై అఘాయిత్యం ప్రస్తుతం 5వ నెల గర్భిణి!**



విశాఖపట్నం (ప్రజాపాలన) : మల్కాపురం పోలిస్టేషనులో పరిధిలో ఫిర్యాదు పోలీసుల అదుపులో కామాందుడు మానవ మృగం పేరు పత్రా రామచంద్ర రావుకూతురు భాదితురాలు మల్యాపురం హైస్కూల్ లో తొమ్మిదవ తరగతి చదువుతున్న 15 బాలిక ఇటువంటి కామాంధుని కఠినమైన శిక్ష వెయ్యాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభం



శ్రీకాకుళం (ప్రజాపాలన) : గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి గౌతమ్ సవాంగ్, ఐ.పి.ఎస్, ఉత్తర్వులు మేరకు, శ్రీకాకుళం జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ ఆదేశాలను సారం కరోనా వేళ, వీధి బాలలు, అనాధలు మరియు నిరాదరణకు గురైన పిల్లల పరిరక్షణ మరియు కరోనా వైరస్ బారినపడకుండా ఉండేందుకు చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమమును జిల్లా వ్యాప్తంగా బుధవారం ఉదయం నుండే ప్రారంభించిన శ్రీకాకుళం జిల్లా పోలీసులుఈ ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమమును ఈ రోజు మరియు రేపు అనగా బుధవారం ఉదయం 6 గంటల నుంచి ప్రారంభమై గురువారం సాయంత్రం 7 గంటల వరకు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా అన్ని సబ్ డివిజన్ పరిధుల్లో గల పోలీసు స్టేషన్లు వారి వారి పరిధిలో పోలీసు అధికారులు మరియు సిబ్బంది ప్రభుత్వ ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల సి డబ్ల్యూ సి ఎన్జీవో లబ్బర్ డిపార్ట్మెంట్ మరియు ఐ సి డి ఎస్విభాగాలు) భాగస్వామ్యంతో ఈ ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. చదువుకోవాల్సిన వయసులో తల్లిదండ్రుల సంరక్షణ లేక రోడ్లపై తిరుగుతూ హొటళు ,, రెస్టారెంట్‌లలో మరియు టిఫిన్ షాప్ లలో, ధభా హొటల్ లో పనులు చేసుకుంటూ రోడ్లపై పడుకోవడం, ఎక్కడపడితే అక్కడ తింటూ కాలం వెళ్లదీస్తున్న బాలల గుర్తింపునకు పోలీసులు వీధి వీధిన తిరిగి ముమ్మరంగా తనిఖీలు చేపట్టి, కరోనా బారిన పడకుండా పరిరక్షణ చర్యలు చేపడుతున్నారురైల్వేస్టేషన్లు, ఆర్టీసీబస్టాండ్లు, ఇటుక బట్టీలు మరియు పారిశ్రామిక వాడలలో... ఇలా చాలా చోట్ల కార్మికులుగా మగ్గుతున్న బాలల కోసం పోలీసులు జల్లెడపట్టి వారి తల్లిదండ్రులు ,స్వచ్ఛంద సంస్థలుకు అప్పగించిన కార్యక్రమంలో నిమజ్జనం అయినారుని జిల్లా ఎస్పీ అమిత్ బర్దారు తెలియజేసినారు.

# కోవిడ్-19 పై బాల బాలికలకు అవగాహన

ఎస్. ఐ., కె.మల్లిఖార్జున



గుడ్లూరు (ప్రజాపాలన) : గుడ్లూరు గ్రామంలో కోవిడ్-19 పాజిటివ్ కేసులు నమోదు అయిన సందర్భంగా గుడ్లూరుపోలిస్ సిబ్బంది, ఎస్. ఐ. కె.మల్లిఖార్జున గ్రామంలో ప్రధాన వీధుల్లో సంచరించి ముఖ్యంగా బాల బాలికలకు, గ్రామస్తులకు, మాస్తులు పంపిణీ చేశారు. మాస్కులేకుండా బయటకు రావద్దని తెలిపారు. చేతులను శానిటైజర్లతో శుభ్రపరుసుకోవాలని బాలకార్మికులకు అవగాహన కల్పించారు. గుర్తించిన బాల కార్మికులను పోలీస్ స్టేషన్ వెయిటింగ్ హాలులో ఉంచి వారికి ఉదయం అల్పాహారం అందించారు. అనంతరం వాళ్ళ తల్లిదండ్రులతో మాట్లాడి కరోన సమయంలో పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి అని చూసించారు. ఆసమయంలో కందుకూరు డి. ఎస్. పి. కండే శ్రీనివాసులు గుడ్లూరు పోలీస్ స్టేషన్ను సందర్శించి బాలకార్మికులకు అల్పాహారం అందించారు. కరోన పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు పోలీస్ సిబ్బంది, ఎస్.ఐ., కె.మల్లిఖార్జున, ఏ. ఎస్. ఐ. మురళి పాల్గొన్నారు.

## "రామాయపట్నం పోర్టు "నిర్మాణానికి మేము వ్యతిరేకులం కాదు

- మా బతుకులకు ఉపాధి పరంగా భరోసా కల్పించాలని కోరుతున్నాము
- పోర్టు పరిధిలోని ప్రజల ఆవేదన



గుడ్లూరు (ప్రజాపాలన) : ప్రకాశం జిల్లా గుడ్లూరు మండలంలో ప్రతిష్టాత్మకంగా 4వేల ఎకరాల విస్తీర్ణంలో పోర్టును నిర్మించాలని నాటి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనే అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అట్టహాసంగా భూమిపూజ కార్యక్రమం చేయుట జరిగింది. కానీ నేడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దానికొనసాగింపుగా పోర్టు పరిధిలోని గ్రామాలను ఖాళీ చేయించుటలో భాగముగా గత కొంత కాలంగా గ్రామస్తులతో 'పోర్టునిర్మాణకమిటి' అధికారులు చేస్తున్న చర్చలలో భాగంగా బుధవారం నాడు ప్రజలు తమ గోడును మరోసారి అధికారులు ముందు వెల్లడించారు. కర్లపాలెం,సాలిపేట, మూర్తింపేట, ఆవులవారిపాలెం, మొండివారిపాలెం, చేవూరు, రావూరుకు చెందిన గ్రామస్తులు ,నాయకులతో జరిగిన సమావేశంలో కొన్ని డిమాండ్లకు అధికారులు ముందు ఉంచడం జరిగింది. ప్రజలు తాము తర,తరాలుగా వస్తున్న,ఆస్తుల తో పాటుగా ,సాంప్రదాయాలు, ఇండ్లువాకిళ్ళు వదిలిపెట్టి ప్రక్కగ్రామాలకు వలస వెళ్లితే నేడు బతుకుబండి లాగడం అంత అసామాసా వ్యవహారం కాదని, ఎక్కడైతే తమకు ప్రభుత్వం పునరావాసం కల్పించాలని చెప్తుందో అక్కడే తమకు,తమఇండ్లలోని నిరుద్యోగులకు ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలలో ఉపాధి కల్పించే దిశగా కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీందర్ రెడ్డి గారి చేత భరోసా ఇచ్చే విధంగా ప్రభుత్వ అధికారులుచర్యలు తీసుకోవాలని కోరారు. అలా చేసినట్లయితే అధికారులకు భూసర్వే చేసుకోవడానికి తాము సహకరిస్తామని తేల్సి చెప్పడం జరిగింది. తదుపరి సమావేశంలో కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి సమక్షంలో అందరూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోర్టునిర్మాణకమిటీ ఇంచార్జ్ సీతారామయ్య, గుడ్లూరు ఎం. ఆర్. ఓ. కిషోర్ రెడ్డి, వి. ఆర్. ఓ. మాధవి,వి. ఆర్. ఓ. చెన్న కేశవులు, గ్రామస్తులు, రాజకీయ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


అంబేడ్కర్ రాజనీతి ఉద్యమం
Ambedkar Rajaneethi Movement (ARM)
www.ambedkarrajaneethi.com

బహుజనుల కోసం డిమాండ్లు

1. మద్యపానాన్ని నిషేధించాలి
2. మహిళలకు అన్నింటా 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి.
3. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలి.
4. న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు కల్పించాలి.
5. వెనుకబడిన తరగతులకు చట్ట సభల్లో 50 - రిజర్వేషన్ కల్పించాలి.
6. ఎస్సీ లకు మత స్వేచ్ఛ కల్పించాలి.
7. బుద్ధుడు ప్రవచించిన సమతా భావాన్ని సమర్థించేలా చర్యలు చేపట్టాలి.
8. జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని కులాలకు రిజర్వేషన్ కల్పించాలి.
9. రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి.
10. రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలి.
11. అందరికి ఉచిత విద్య కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశ పెట్టాలి.
12. ప్రైవేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి.
    ఇప్పటికే ఉన్న ప్రైవేటు విద్యా సంస్థల్ని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలి.
13. ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యం అందించాలి.
14. ప్రైవేట్ ఆస్పత్రులను రద్దు చేయాలి.
15. పరిశ్రమల్ని జాతీయం చేయాలి. ప్రైవేట్ రంగంలో నడిచే పరిశ్రమల్లో రిజర్వేషన్ కల్పించాలి.
16. ఆధార్ కార్డు ఉన్న ప్రతి పౌరుడికి 2,00,000/- రూపాయలు ఋణం ఇవ్వాలి.
    సక్రమ చెల్లింపుపై తరువాత సంవత్సరం రెట్టింపు ఋణం ఇవ్వాలి.
17. భూమిలేని రైతులకు ప్రభుత్వ/దేవాలయ లేదా ఇతరత్రా ఏదైనా 4 ఎకరాల భూమి ఇవ్వాలి.
18. ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించాలి.
19. వలసలను అరికట్టేందుకు ఎక్కడికి అక్కడే గ్రామీణ ప్రాంతాల్లో సరికొత్త సాంకేతిక వ్యవసాయ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.
20. వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చి, సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి.
21. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలను ముందుగానే ప్రకటించాలి.

ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే దయచేసి మా దృష్టికి తీసుకురండి.

ఆహ్వానం
అంబేడ్కర్ రాజనీతి ఉద్యమంలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం.
జై భీం, జై ఫూలే, జై బహుజన
సెంట్రల్ వర్కింగ్ కమిటీ
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్

# ఎన్నికల విషయమై సమావేశం ఏర్పాటు



నరసరావుపేట (ప్రజాపాలన) : మొండి వైఖరితో వ్యవహరిస్తూ కొన్ని రాజకీయ పార్టీలతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్షన్ కమీషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ స్థానిక ఎన్నికలు నిర్వహించే విషయమై సమావేశం ఏర్పాటుచేశారని నవతరంపార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఈరోజు విజయవాడలోని ఎలక్షన్ కమీషనర్ కార్యాలయం ఎదుట నిరసన దీక్షకు సమాయత్తమయ్యే క్రమంలో రాష్ట్ర ఎలక్షన్ కమీషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ నవతరం పార్టీ ముఖ్యనేతలనందర్నీ అక్రమంగా అరెస్ట్ చేయించి విజయవాడలోని సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ కు తరలించారని ఇటువంటి అక్రమ అరెస్ట్ లకు భయపడి ఎలక్షన్ కమీషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ నిర్లక్ష్య వైఖరిని వదిలే ప్రసక్తే లేదని నవతరం పార్టీ నరసరావుపేట పార్లమెంట్ ఇన్ ఛార్జ్ డా॥గోదా రమేష్ కుమార్ అన్నారు.

బుధవారం నవతరం పార్టీ అధిష్టానం పిలుపు మేరకు విజయవాడలోని ఎలక్షన్ కమీషన్ కార్యాలయం ఎదుట నిర్వహించ తలపెట్టిన నిరసన దీక్షకు వెళ్ళిన నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం,నరసరావుపేట పార్లమెంట్ ఇన్ ఛార్జ్ డా॥గోదా రమేష్ కుమార్, యువత రాష్ట్ర అధ్యక్షులు వెల్లాల సాయి,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కవిత, సందీప్, దేరంగుల రవి, నవక్రాంతి పార్టీ అధ్యక్షులు కనకం శ్రీనివాసరావు, గాలి సుకన్య, బండారు శ్రీను,ప్రజా సమితి అధ్యక్షులు సురేంద్రరెడ్డి, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలీల్ ,జనసహాయక శక్తి పార్టీ అధ్యక్షులు ఉమర్ ను అరెస్ట్ చేయించి స్వంత పూచీకత్తుపై విడుదల చేశారని విజయవాడ నుండి వచ్చిన తరువాత నరసరావుపేటలోని నవతరం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డా॥గోదా రమేష్ కుమార్ అన్నారు.

రాష్ట్ర ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలను హైకోర్టులో పిటీషన్ ద్వారా తెలియజేశామని రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించాలంటే రాష్ట్రంలో ఉన్న కీలక అధికారులతో ముందుగా చర్చించి రాష్ట్రంలో రిజిస్టర్ కాబడిన అన్ని రాజకీయపార్టీలతో సమావేశం నిర్వహించకుండా కొన్ని పార్టీల నేతలతోనే సమావేశం నిర్వహించడం వెనుకనున్న దురుద్దేశాన్ని త్వరలో కోర్టు రూపంలో నవతరం పార్టీ బహిర్గతం చేస్తుందని నవతరం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎన్నికల కమీషనర్ తీరును ఎండగడతామని ఎట్టిపరిస్థితుల్లో ఈ విషయంపై వెనక్కి తగ్గేప్రసక్తే లేదని రమేష్ కుమార్ అన్నారు.

# జర్నలిస్టుల అవార్డులకు ఏపీ ఎడిటర్స్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ దరఖాస్తులాహ్వానం



విశాఖపట్నం (ప్రజాపాలన) : జాతీయా పత్రికా దినోత్సవం, జాతీయ పాత్రికేయ దినోత్సవ వేడుకలు నవంబరు 16,17 తేదీల్లో విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకుమాను వెంకట వేణు తెలిపారు. డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్లో యూనియన్ జిల్లా అధ్యక్షుడు నేమాల హేమసుందరరావు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వేణు మాట్లాడారు. జాతీయ పత్రికా దినోత్సవం జాతీయ పాత్రికేయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీలోని వివిధ ప్రాంతాల వారీగా ఉత్తమ జర్నలిస్టులను ప్రధమ, ద్వితీయ, తృతీయంగా ఎంపికచేసి వారికి సత్కరించి, సన్మానించనున్నట్టు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాంతాల వారీగా ఎంట్రీలను నవంబర్ 4,లోగా విశాఖపట్నంలోని యూనియన్ కార్యాయానికి పంపాలని కోరారు. కరోనా కట్టడిలో వార్తా కథనాలు కవర్ చేసిన జర్నలిస్టులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్నారో తెలియజేసే గుర్తింపు కార్డుతో పాటు, వారు కరోనా సమయంలో మార్చి1, నుండి సెప్టెంబరు 30,2020 వరకు కవర్ చేసిన వార్తా కథనాలు, వీడియో క్లింపింగ్ను ఎంట్రీ దరఖాస్తుతో పాటు జత చేసి పంపాలన్నారు. దరఖాస్తులను కె. వెంకట వేణు, డోర్ నంబరు 31, 27%--% 31/1, పావని పబ్లిక్ స్కూల్ ఎదురుగా, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046, సెల్ నెం:9030246776, చిరునామాకు పంపాలని పేర్కొన్నారు. సమావేశంలో యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొయిలాడ పరశు రాం పాల్గొన్నారు. వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలకు దరఖాస్తులు ఆహ్వానం విశాఖపట్టణం: జాతీయ జర్నలిస్ట దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీ ఎడిటర్స్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో విజయవాడ వేదికగా జర్నలిస్టులను సత్కరించే కార్యక్రమంలో భాగంగా వ్యాచరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకుమాను వెంకట వేణు తెలిపారు.వీజేఎఫ్ ప్రెస్ క్లబ్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఏపీలోని వివిధ రీజియన్ల నుంచి ఈ పోటీలో పాల్గొనాల్సి ఉంటుందని చెప్పారు. నేటి రాజకీయ పార్టీలు, పత్రికల పాత్ర అనే అంశంపై పోటీల్లో పాల్గొనే వారు తమ ఎంట్రీలను పంపాల్సి ఉ ంటుందన్నారు.పచ్చదనం-పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ పోటీల్లో పాల్గొనే వారు చదువుతున్న విద్యా సంస్థ గుర్తింపుకార్డుతో పాటు వ్యాస రచన, చిత్రలేఖనం ఎంట్రీలను ఏపీ ఎడిటర్స్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ విశాఖపట్నం రీజియన్ కార్యాయానికి పంపాల్సి ఉ ంటుందని వివరించారు.

# భూములు ఇచ్చిన పాపానికి...సంకెళ్ళు వేస్తారా!

### ఎస్సీ వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ కేస్ నమోదు చేసిన చరిత్ర ఉందా?

### 29నుండి 3 రోజుల పాటు నిరసన కార్యక్రమాలు

### అమరావతి పరిరక్షణ సమితి జెఏసీ శివారెడ్డి



విజయవాడ (ప్రజాపాలన) : రాజధాని కోసం భూములు ఇచ్చిన పాపానికి రైతన్నలకు సంకెళ్ళు వేసి కోర్టుల చుట్టు తిప్పుతూ ధృతరాష్ట్రుడు పాలన సాగించడము కాదా అని సిఎం జగన్మోహన్ రెడ్డిని అమరావతి పరిరక్షణ సమితి జెఏసీ కన్వీనర్ ఎ.శివారెడ్డి ప్రశ్నించారు. విజయవాడ అమరావతి పరిరక్షణ సమితి జెఏసీ రాష్ట్ర కార్యలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శివారెడ్డి మాట్లాడుతూ కరుడుగట్టిన నేరస్తుల్లా రైతుల చేతికి పోలీసులు బేడీలు వేయడాన్ని జెఏసీ తీవ్రంగా ఖండిస్తుందని తగిన మ్యూలం ప్రభుత్వం చెల్లించక తప్పదని హెచ్చరించారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక నీరంకుశ పాలనలో ఉన్నామా అనేది ఆలోచన చేయాలన్నారు. 315 రోజులుగా అమరావతి ఉద్యమం ఉవ్వెత్తున సాగుతుంటే బ్రిటిష్ పాలన కంటే ఈ ప్రభుత్వం అనాగరికంగా పాలిస్తుందన్నారు. మూడు రాజధానిలు కోసం ఎక్కడ నుండో కూలీలు మాదిరిగా వచ్చి మాపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు బనాయించడం దుర్మార్గమన్నారు. దేశాన్ని పాలించే ప్రధానమంత్రి ఒకసారి అమరావతిలో దృశ్చర్యలను చూడాలని..ఇటువంటి దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పిర్యాదు చేసిన రవి కుమార్ కాంప్లెట్ వెనుకకు తీసుకుంటానని చెప్పినా పోలీసులు దమనకాండ సాగిస్తున్నారని, పోలీసులు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. ప్రజలకు జవాబుదారిగా ఉండాలి తప్ప ప్రభుత్వాలలకు గులాంగిరి చేయకూడదని సూచించారు. భవిష్యత్ లో ఇటువంటి చర్యలకు మరోసారి పాల్పడే వారిపై కేసులు పెడతామని హెచ్చరించారు. అమరావతి బహుజన జెఏసీ కన్వీనర్, దళిత రైతు బాలకోటయ్య మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఒకొక్కరి పై దాడి చేసుకుంటూ వెళు తున్నారని ప్రభుత్వం అమరావతిలో దామనకండకు పాల్పడుతూ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఒక ఎస్సీ వ్యక్తి పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసిన చరిత్ర ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. తొలిసారిగా వైకాపా ప్రభుత్వంలో మాత్రమే జరుగుతుందని, కుఏలమతాలకు అతీతంగా అరాచకత్వం సాగిస్తున్నారని రాష్ట్రంలో ప్రజాస్వామ్యము గొడ్డలి పట్టుకొని తిరుగుతుందన్నారు. దమ్ముంటే మూడు రాజధానిలు ఎజెండాతో ఎలక్షన్స్ వెళ్ళండి అని సవాల్ విసిరారు. బేడీలు వేసింది మీరే క్రిందిస్థాయి సిబ్బందిని సస్పెండ్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మీ పాలనను సరిచేసుకోవాలి బేషరతుగా రైతులకు సిఎం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జెఏసీ కో కన్వీనర్ గద్దె తిరుపతి రావు మాట్లాడుతూ పోలీసులు అన్యాయంగా ఎస్సీ, ఎస్టీ కేసులు బనాయించడం అన్యాయమని, ఇప్పటికే ఎన్నో తప్పుడు కేసులు బనాయించారని అటువంటి అధికారులపై కేసులు పెట్టబోతున్నామన్నారు. రాజకీయ పార్టీల ఒత్తిడికి తలొగ్గి తప్పుడు కేసులు పెడుతున్నారని అన్నం పెట్టే రైతులకు సంకెళ్ళు వేస్తారా అని ప్రశ్నించారు. రైతులకు సంకెళ్ళువేసి అవమాన పరిచనందుకు 3 రోజుల పాటు నిరసన కార్యక్రమాలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నెల 29 నుండి 3 రోజులు నిరసన కార్యక్రమాలు 29 న రాష్ట్రంలో అన్ని మండల, తాలుకా, కలెక్టర్ కార్యాలయంలు ముందు నిరసనలు, 30 న నియోజకవర్గ పరిధిలో నియోజకవర్గ కేంద్రంలో నిరసనలు వ్యక్తం చేయడం,31 చలో గుంటూరు జైలు.

# పేకాట ఆడినా, ఆడించినా వీపు విమానం మోతే

- పేటపై ఉన్న చీకటి ముద్రను తొలగిస్తున్న ఎమ్మెల్యే విడదల రజిని
- ఆడపడుచుల మోముల్లో ఆనందం నింపుతున్న వైనం
- చిలకలూరిపేటలో పేకాట ఊసే ఇప్పుడు లేదు
- గతంలో పేకాట శిబిరంగా పనిచేసిన సీఆర్ క్లబ్
- టీడీపీ హయాంలో జూదగాళ్లకు అడ్డాగా చిలకలూరిపేట నియోజకవర్గం
- పేకాటను యథేచ్ఛగా ఆడించి కోట్లు సంపాదించిన గత పాలకులు
- కుటుంబాల్లో చిచ్చుకు కారణమైన గత ఏలికలు
- పేకాట రాయుళ్లపై ఇప్పుడు ఉక్కుపాదం మోపుతున్న ఎమ్మెల్యే రజిని
- శాసనసభ్యురాలుగా ఎన్నికైన తొలినాళ్లలోనే పోలీసులకు ఆదేశాలు
- సీఎం వైఎస్ జగన్ ఆశయాలతో ముందుకెళ్తున్న వైనం



చిలకలూరిపేట (ప్రజాపాలన) : ఒకప్పుడు చిలకలూరిపేట అంటే జూదరాయుళ్లకు స్వర్గధామంలా ఉండేది. టీడీపీ హయాంలో సీఆర్ క్లబ్ పేకాట కోసమే నడిచేది. రాష్ట్రవ్యాప్తంగా పేకాటరాయుళ్లు పేటకు వచ్చి చతుర్ముఖపారాయణంలో పాలుపంచుకునేవారు. కోట్ల రూపాయలు చేతులు మారేవి. కోట్ల రూపాయల కమిషన్లు నేతల్లో ఇళ్లకు చేరేవి. నాటి నేతల కాసుల వేట.. వేల కుటుంబాలను రోడ్డుకు ఈడ్చింది. ఇప్పుడు పేటలో ఆ పరిస్థితి లేదు. చిలకలూరిపేట ఎమ్మెల్యే పేకాట శిబిరాలపై ఉక్కుపాదం మోపారు. గత పాలకులు పేకాటను ప్రధాన ఆదాయ వనరు కోణంలో చూస్తే.. ఎమ్మెల్యే రజిని అది కొంపలు కూల్చే మహమ్మారి కోణంలో చూశారు. నాటి పాలనలో అద్వితీయ జూదవేదికగా వెలుగొందిన సీఆర్ క్లబ్ ఇప్పుడు కునారిల్లిపోతుండటమే రజిని నికార్సయిన పాలనకు నిదర్శనంగా నిలుస్తోంది.

### ఆడపడుచుల మోముల్లో ఆనందం

చిలకలూరిపేట శాసనసభ్యురాలు విడదల రజిని నియోజకవర్గంలోని ఆడపడుచుల మోముల్లో సంతోషాన్ని నింపుతున్నారు. పేకాటను పూర్తిగా తరిమికొట్టి అందరి ఆదరాభిమానాలు చూరగొంటున్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు పేటలో పేకాట జరగడానికి వీల్లేదని హుకుం జారీ చేశారు. అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో ఈ రోజుకు కూడా పేకాట ఊసే నియోజకవర్గంలో లేకుండా పోయింది.

### గతంలో పేకాటకు నిలయంగా సీఆర్ క్లబ్

టీడీపీ హయాంలో చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలను పేకాటకు బానిసలుగా మార్చారు. సీఆర్ క్లబ్ ను పూర్తిగా పేకాట నిలయంగా మార్చేశారు. బహిరంగంగా, నిస్సిగ్గుగా జూద క్రీడను నడిపారు. కోట్ల రూపాయలు క్షణాల్లో చేతులు మారిపోతున్నా, కుటుంబాలు వీధినపడుతున్నా నాటి ప్రజాప్రతినిధులకు కనీసం జాలి కూడా కలగలేదు. పేకాటకు వ్యతిరేకంగా మహిళామతల్లులు రోడ్డున పడి నిరసనలు చేసినా గత పాలకులు కనికరించలేదు. గతంలో గ్రామగ్రామాన జూద క్రీడ జోరుగా సాగేది. టీడీపీ నాయకులు దగ్గరుండి పేకాట ఆడించేవారు. నెలనెలా కోట్ల రూపాయలు వస్తుండటంతో గత పాలకులు పేకాటను పేటలో బాగా ప్రోత్సహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది పేటకు వచ్చి పేకాడేవారు. రాష్ట్రంలోనే పేరెన్నికగన్న జూద నిలయంగా గత పాలకులు పేటను మార్చేశారు. మహిళల కన్నీటి గాథలు పట్టించుకునేవారేకాదు.

### వైసీపీ గెలిచాక జూదం నిర్వహించేవారిపై ఉక్కుపాదం

విడదల రజిని ఎమ్మెల్యేగా గెలిచాక జూదం నిర్వహించేవారిపై ఉక్కుపాదం మోపారు. తొలిరోజు నుంచే స్పష్టమైన సంకేతాలను ఆమె పోలీసులకు పంపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నన్నాళ్లూ నియోజకవర్గంలో ఎక్కడా పేకాట శిబిరాలు జరగడానికి వీల్లేదని, పేకాట ఎవరైనా ఆడిస్తే.. వారిపై రౌడీషీట్లు ఓపెన్ చేయాలని ఆమె పోలీసులను ఆదేశించారు. ఇప్పుడు నియోజకవర్గంలో ఎక్కడా పేకాట ఊసేలేదు. సీఆర్ క్లబ్ ఎన్నికల ఫలితాలు వచ్చిన మొదటి రోజే మూతపడిపోయింది. ఇక ఇక్కడ ఆటలు సాగవనుకున్న పేకాట రాయుళ్లు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. నిర్వాహకులు సైతం కొత్త కొత్త ప్రాంతాలను వెతుక్కునే పనిలో పడ్డారు.

### మహిళామణుల్లో ఆనందం

చిలకలూరిపేట శాసనభ్యురాలు విడదల రజిని నియోజకవర్గంలో జూద క్రీడను పూర్తిగా ఆపగలిగారని, తామంతా ఆమెకు రుణపడి ఉంటామని మహిళలు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. సంపాదనే పరమావధిగా రాజకీయాలు మారిపోయిన నేటి రోజుల్లో కుటుంబాల సంక్షేమం గురించి తమ ఎమ్మెల్యే ఆలోచించడం అభినందనీయమని హర్షం వ్యక్తంచేస్తున్నారు. జూదక్రీడపై ఉక్కుపాదం మోపుతున్న ఎమ్మెల్యే రజినికి తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని మహిళాసంఘాల నాయకులూ అండగా నిలుస్తున్నారు.

# రెండో విడత రైతు భరోసా






నరసరావుపేట (ప్రజాపాలన) : కేశనపల్లి గ్రామంలో రెండో విడత వైఎస్సార్ రైతు భరోసా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హనీఫ్, మోరబోయిన శ్రీను, మారురి శివారెడ్డి, శనివారపు శివారెడ్డి, శివారెడ్డి, ఖాజా, తన్నీరు శ్రీనివాసరావు, బాసికపురం జాన్, యజ్ఞారెడ్డి మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి పిల్లవాడు బడికి వెళ్లి చదువుకునే విదంగా సమాజం సహకరించాలి : అర్బన్ జిల్లా యస్.పి ఏ.రమేష్ రెడ్డి ఐ.పి.యస్



తిరుపతి (ప్రజాపాలన) : రాష్ట్ర గౌరవ డి.జి.పి గౌతం సవాంగ్.ఐ.పి.యస్.ఆదేశాల మేరకు తిరుపతి అర్బన్ జిల్లా యస్.పి ఏ.రమేష్ రెడ్డి ఐ.పి.యస్. పర్యవేక్షణలో తిరుపతి అర్బన్ జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా బుధవారం ఉదయం 5 గంటల నుండి చిన్న పిల్లల సంరక్షణ కార్యక్రమం ప్రారంభమైనది.ప్రతి పిల్లవాడు బడికి వెళ్లి చదువుకునే విదంగా సమాజం సహకరించాలి. ఆనాద పిల్లలను ఆధుకునే విషయంలో పోలీస్ శాఖ ఎప్పుడూ ముందు ఉంటుంది.వీధి బాలలు, అనాధ మరియు నిరాదరణకు గురైన బాల బాలికలు ఎవరు కరోనా మహమ్మారి భారిన పడకుండా పోలీస్ల చర్యలు. ఇతర ప్రభుత్వ విభాగాలు, స్వచ్చంద సంస్థల సమన్వయంతో ఉమ్మడి కార్యక్రమంరెండు (అక్టోబర్ 28, అక్టోబర్ 29) రోజుల పాటు కొనసాగనున్న ఆపరేషన్ ముస్కాన్. జల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కు ప్రత్యేక పోలీసు రెస్క్యూ టీమ్ లను ఏర్పాటు చేసిన జిల్లా యస్.పి.బాలకార్మికుల నిర్మూలనకే ఆపరేషన్ ముస్కాన్.కోవిడ్ 19.నిబంధనలు, జాగ్రత్తలను పాటిస్తూ వీధి, అనాథ,తప్పి పోయిన, పారిపోయి వచ్చిన బాలలను గరిష్ట సంఖ్యలో రక్షించే లక్ష్యంతో ఐసిడి యస్. చైల్డ్ వేల్ఫేర్ కమిటిలతో కలిసి ఆపరేషన్ ముస్కాన్ నిర్వహిస్తున్న పోలీసు లు.రైల్వేస్టేషన్లు,బస్ స్టేషన్లు, హొటల్స్, పరిశ్రమలు,దుకాణాలు , రద్దీ ప్రాంతాలలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు బాల కార్మికులు ఉన్నట్లు ప్రజలకు సమాచారం ఉన్నట్లైతే డయల్ 100 కు గాని, పోలీస్ వాట్సాప్ 8099999977 కు సమాచారం అందించి సహకరించండి.

ఈ సందర్బంగా జిల్లా యస్.పి మాట్లాడుతూ బాలల ముఖములో చిరునవ్వులు పూయించడమే లక్ష్యంగా వారికి స్వేచ్ఛను కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు చేపట్టాయి.అందులో భాగమే ఆపరేషన్ ముస్కాన్,బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని తిరుపతి అర్బన్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించుచున్నాము. బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు సమాజంలో ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతను గుర్తించి కృషి చేయాలని వీధి బాలలు, అనాధ మరియు నిరాదరణకు గురైన బాల బాలికలను గుర్తించి సంరక్షించడం బాధ్యతగా తీసుకువాలి. నేటి బాలలే రేపటి పౌరులన్న నినాదాన్ని అందరు గుర్తించుకొవాలి.

జిల్లాలో ఎక్కడా బాల కార్మికులు లేకుండా చేసే ఏర్పాట్లు జరుగుతుం. ఎవరైనా బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే చట్టరిత్యా పనులు తీసుకుంటాం.అలాగే ఎవరు కరోనా మహమ్మారి భారిన కూడా పడకుండా పరిరక్షించాలనే ఉద్దేశంతోబుధవారం పోలీస్, సి.డబ్ల్యూ.సి డిపార్ట్మెంట్, ఎన్జీవోలు, లేబర్ డిపార్ట్మెంట్ మరియు వైద్య అధికారులు సమన్వయంతో వీధి బాలలు నిరాదరణకు గురైనటువంటి బాలల, బాల కార్మికుల సంక్షేమం కొరకు నిర్దేశింపబడిన ఆపరేషన్ ముస్కాన్ ను ప్రారంబించినాము. అర్బన్ జిల్లా అంతట కార్యక్రమాలు నిర్వహిస్తు వీధి బాలలు, బాల కార్మికులు, నిరాదరణకు గురైనటువంటి బాల బాలికలను గుర్తించి కరోనా వైరస్ జాగ్రత్తలను పాటిస్తూ వారికి మాస్క లను అందించి శానిటైజర్ లతో వారి యొక్క చేతులను శుభ్రపరిచి సదరు బాల బాలికలను స్వాధీనం చేసుకుంటూ అలాగే వారి యొక్కతల్లి దండ్రులు, బందు మిత్రులను, రక్త సంబందికులను గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఇప్పటి వరకు 77 మందిని వారి యొక్క తల్లి తండ్రుల కు అప్పగించడం జరిగిందని తెలిపారు.

# పాములు, తేళ్ళకు ఆవాసంగా మారిన పిచ్చిమెక్కలు

### మండల పరిషత్ కాంపౌండ్ లో ఇది పరిస్థితి



మంగళగిరి (ప్రజాపాలన) : మంగళగిరి పట్టణ పరిధిలోని మండలం పరిషత్ కార్యాలయ కాంపౌండ్ లో ( ఎం.ఎం.కే. స్టేడియం ప్రక్కన) పిచ్చి మెక్కలు పెరిగిపోయి పాములు, తేళ్ళు కు ఆవాసాలుగా మారుతున్నాయి. దీంతో రైల్వే స్టేషన్ రోడ్ లో నివసించే ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురౌతున్నారు. గతంలో పిచ్చిమెక్కలు పెరిగిపోయి ఇబ్బందులు పడుతున్నామని ఎన్నిసార్లు మెరపెట్టుకున్నా తమ గోడు వినిపించుకోవడంలేదని, వర్షాకాలం కావడంతో దోమలు వృద్ధి చెంది అంటువ్యాధులకు గురవుతున్నామని అంతటితో ఆగకుండా తమ ఇళ్ళలోకి పాములు, తేళ్ళు రావడంతో భయపడుతూ నిద్రిస్తున్నామని వాపోయారు. తమ ప్రాణాలకు ఏదైనా అపదకలిగితే అందుకు అధికారులే బాధ్యత వహించాలని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మండల పరిషత్ కాంప్లెక్స్ ఆవరణలో చిట్టడివిని తలపిస్తున్న పిచ్చిమెక్కలను తొలగించాలని సూచించారు.



## కాపాడమంటూ సీఎంకు మొర పెట్టుకున్న జాతీయ అవార్డు గ్రహీత



ప్రముఖ తమిళ దర్శకుడు.. జాతీయ అవార్డును సైతం పొందిన దర్శకుడు శీను రామస్వామి ప్రెస్ మీట్ పెట్టి మరీ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశం అవుతున్నాయి. ముఖ్యమంత్రి గారు నన్ను కాపాడండి.. నేను ప్రమాదంలో ఉన్నాను నన్ను కొందరు టార్గెట్ చేసి దాడి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. నా ప్రాణాలకు సైతం ప్రమాదం ఉంది అంటూ రామస్వామి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తమిళ సినీ వర్గాల్లో చర్చనీయాంశం అయ్యింది. ఇటీవల ఈయన విజయ్ సేతుపతిని '800' సినిమా చేయవద్దంటు సున్నితంగా హెచ్చరించాడు. అప్పటి నుండి ఈ బెదిరింపులను ఎదుర్కొంటున్నట్లుగా తెలుస్తోంది. శ్రీలంక క్రికెటర్ ముత్తయ్య మురళిధరన్ సినిమాను విజయ్ సేతుపతి చేయబోతున్నట్లుగా ప్రకటన వచ్చనప్పటి నుండి కూడా అనేక వివాదాలు రాజుకుంటున్నాయి. ప్రముఖులు కొందరు విజయ్ సేతుపతి ఆ సినిమాను చేయవద్దంటూ సున్నితంగా హెచ్చరించారు. మరి కొందరు మాత్రం ఎట్టి పరిస్థితుల్లో సినిమాను చేయవద్దని హెచ్చరించారు. దర్శకుడు రామస్వామి కూడా తనకు విజయ్ తో ఉన్న సన్నిహిత్యం నేపథ్యంలో 800 సినిమా చేయవద్దని చెప్పాడు. దాంతో అప్పటి నుండి అతడికి బెదిరింపు కాల్స్ వస్తున్నాయట. ఆ కారణంగానే తనను కాపాడాలంటూ సీఎంకు రామస్వామి మొర పెట్టుకున్నాడు.

## మహేష్ నెవర్ బిఫోర్ మీసం లుక్ పై సతీమణి కామెంట్..!



సూపర్ స్టార్ మహేష్ బాబు వయసు పెరుగుతున్న కొద్దీ మరింత అందంగా తయారవుతున్నాడు. ఏజ్ అనేది జస్ట్ నంబర్ మాత్రమే అంటూ నాలుగు పదుల వయస్సు దాటినా ఇంకా ఇరవై ఏళ్ల కుర్రాడిలా హ్యాండ్సమ్ గా కనిపిస్తున్నాడు. ఆన్ స్క్రీన్ – ఆఫ్ స్క్రీన్ ఒకే విధంగా ఎప్పుడూ క్లీన్ షేవ్ తో లైట్ గా మీసాలతో కనిపిస్తుంటాడు మహేష్. ఫస్ట్ సినిమా నుంచి 'సరిలేరు నీకెవ్వరు' వరకు ఇలానే మైంటైన్ చేస్తూ వచ్చాడు. హెయిర్ స్టైల్ లో వేరియేషన్ చూపించినప్పటికీ గడ్డం మీసాలలో పెద్దగా చేంజ్ చూపించలేదు. కాకపోతే 'భరత్ అనే నేను' 'మహర్షి' సినిమాల్లోని సాంగ్స్ లో పెట్టుడు మీసంతో కనిపించి అభిమానులను అలరించాడు. ఇప్పుడు మరోసారి ఓ యాడ్ షూట్ కోసం మహేష్ బాబు మీసకట్టుతో దర్శనమిచ్చాడు. ప్రముఖ ఈ-కామర్స్ సైట్ ఫ్లిప్ కార్ట్ కమర్షియల్ యాడ్ కోసం మహేష్ మీసాలతో కనిపించి అభిమానులను ఆశ్చర్యపరిచారు. దీనికి సంబంధించిన ఓ ఫోటోని సోషల్ మీడియా మాధ్యమాల్లో షేర్ చేసింది మహేష్ సతీమణి నమ్రత.

ఈ ఫొటోలో పంచెకట్టులో ఉన్న మహేష్ కు మేకప్ వేస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ లుక్ గురించి నమ్రత ఇన్స్టాగ్రామ్ లో కామెంట్ పెడుతూ "కృత్రిమంగా అమర్చేది (ఈ సందర్భంలో మీసం) ఎప్పుడూ వాస్తవికంగా కనిపించదు. వాటితో షూటింగ్ చేయాల్సి వచ్చినపుడు కచ్చితంగా సౌకర్యవంతంగా లేదా సరదాగా ఉండదు. అయితే తమ వైపు నిపుణులు ఉన్నప్పుడు సవాళ్లను ఇష్టపడనిదెవరు" అని పేర్కొన్నారు. ఏదేమైనా మహేష్ ఫ్యాన్స్ మాత్రం ఈ లుక్ కి ఫిదా అవుతున్నారు. కాగా మహేష్ బాబు 'సర్కారు వారి పాట' సినిమా షూటింగ్ వచ్చే ఏడాది జనవరిలో స్టార్ట్ చేయనున్నాడని సమాచారం. పరశురామ్ పెట్లా దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కనుంది. ఇప్పటికే ఈ సినిమా నుండి విడుదలైన మహేష్ ప్రీ లుక్ పోస్టర్ విశేషమైన స్పందన తెచ్చుకుంది. మహేష్ సరసన కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించనుంది. మహేష్ కెరీర్లో 27వ చిత్రంగా రానున్న ఈ సినిమాని మైత్రీ మూవీ మేకర్స్ – జీఎమ్బీ ఎంటర్టైన్మెంట్స్ – 14 రీల్స్ ప్లస్ నిర్మాణ సంస్థలు కలిసి నిర్మించనున్నాయి.

## మాస్ లుక్ లో స్టైలిష్ గా బెల్లంకొండ...!

'అల్లుడు శీను' సినిమాతో హీరోగా పరిచయమైన బెల్లంకొండ శ్రీనివాస్.. సినిమా సినిమాకి ఫిజిక్ లో వేరియేషన్ చూపిస్తూ వస్తున్నాడు. 'స్పీడున్నోడు' 'జయ జానకి నాయక' 'సాక్ష్యం' 'కవచం' 'సీత' 'రాక్షసుడు' ఇలా ప్రతి సినిమాకి కష్టపడుతూ వచ్చాడు. అయితే కమర్షియల్ ఎంటర్టైనర్లలో నటించినప్పటికీ గెటప్ లో లుక్ లో మాత్రం ఈ యంగ్ హీరో పెద్దగా వేరియేషన్ చూపించలేదనే చెప్పాలి. కానీ ప్రస్తుతం బెల్లంకొండ శ్రీనివాస్ నటిస్తున్న తాజా చిత్రం "అల్లుడు అదుర్స్" కోసం కంప్లీట్ లుక్ చేంజ్ చేశాడు. ఇప్పుడు ట్రెండ్ గా మారిన పొడవాటి జుట్టు మరియు గడ్డంతో దర్శనమిచ్చాడు మన అల్లుడు శీను.

సోషల్ మీడియాలో ఈ మధ్య డిఫరెంట్ లుక్స్ కి సంబంధించిన ఫోటోలు పోస్ట్ చేస్తూ వస్తున్న బెల్లంకొండ శ్రీనివాస్.. లేటెస్టుగా మరో న్యూ పిక్ ఇన్స్టాగ్రామ్ లో షేర్ చేశాడు. దీనికి "ఆలోచించడం సులభం.. నటించడం కష్టం.. ఒకరు అనుకున్నట్లుగా వ్యవహరించడం అన్నింటికన్నా చాలా కష్టం" అని క్యాప్షన్ పెట్టాడు. ఈ ఫొటోలో గుబురు గడ్డంతో కోరమీసంతో బెల్లంకొండ శ్రీనివాస్ కంప్లీట్ మాస్ లుక్ లో కనిపిస్తున్నాడు. అలానే శ్రీను ధరించిన కాస్ట్యూమ్స్ తో క్లాస్ టచ్ కూడా ఇచ్చాడు. బెల్లంకొండ శ్రీనివాస్ లేటెస్ట్ లుక్ అందరినీ ఆకర్షిస్తోంది. కాగా 'రాక్షసుడు' సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న శ్రీనివాస్.. అదే జోష్ లో 'అల్లుడు అదుర్స్' చిత్రాన్ని కంప్లీట్ చేస్తున్నాడు. 'కందిరీగ' ఫేమ్ సంతోష్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ కమర్షియల్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ ని 2021 సంక్రాంతి సీజన్ లో విడుదల చేయడానికి మేకర్స్



సన్నాహకాలు చేస్తున్నారు. సుమంత్ మూవీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై గొర్రెల సుబ్రహ్మణ్యం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో శ్రీనివాస్ సరసన నభా నటేష్ – అనూ ఇమాన్యుల్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు.

## ఇలాంటి వెబ్ సిరీస్ నెవ్వర్ బిఫోర్ ఎవ్వర్ ఆఫ్టర్

గత కొన్ని నెలలుగా దిగ్గజ దర్శకుడు మణిరత్నం 'నవరస' అనే 9 ఎపిసోడ్ ల వెబ్ సిరీస్ ను నిర్మించబోతున్నాడు అనే వార్తలు వస్తున్నాయి. ఒక్కో ఎపిసోడ్ లో ఒక్కో రసంతో కథ నడుస్తుంది. హాస్యం.. కోపం.. రొమాన్స్ ఇలా 9 ఎపిసోడ్ లను ప్రముఖ నటీనటులతో మణిరత్నం రూపొందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లుగా చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. కాని ఈ వెబ్ సిరీస్ గురించి ప్రస్తుతం తమిళ సినీ వర్గాల్లో జరుగుతున్న చర్చను బట్టి చూస్తుంటే ఇలాంటి వెబ్ సిరీస్ నెవ్వర్ బిఫోర్ ఎవ్వర్ ఆఫ్టర్





అన్నట్లుగా అనిపిస్తుంది. ఈ వెబ్ సిరీస్ లోని 9 ఎపిసోడ్స్ కు 9 మంది ప్రముఖులు దర్శకత్వం వహించబోతున్నారు. ప్రముఖ దర్శకులు అయిన కేవీ ఆనంద్.. గౌతమ్ మీనన్.. బిజోయ్ నంబియార్.. కార్తీక్ సుబ్బరాజు.. పొన్ రామ్.. హలిత షమీమ్.. కార్తీక్ నరేన్.. రతీంద్రన్ ప్రసాద్.. అరవింద్ స్వామిలు దర్శకత్వం వహించబోతున్నారు. మణిరత్నం దర్శకత్వం వహించకుండా అన్ని ఎపిసోడ్ ల దర్శకత్వంను పర్యవేక్షించబోతున్నాడు. ఇక ఈ సినిమాలో ప్రముఖ నటీనటులు నటించబోతున్నారు. 20 మంది స్టార్ నటీనటులు ఈ వెబ్ సిరీస్ లో కనిపించబోతున్నారు. సూర్య మరియు విజయ్ సేతుపతిలతో సహా పలువురు ప్రముఖులు కనిపించబోతున్నారు. 8 మంది సంగీత దర్శకులు 9 మంది ప్రముఖ సినిమాటోగ్రాఫర్లు ఈ వెబ్ సిరీస్ కు పని చేయబోతున్నారు. ఇంత మంది ప్రముఖులు కలిసి ఒక్క వెబ్ సిరీస్ చేయడం ఇండియాలోనే కాకుండా ప్రపంచంలో కూడా ఎప్పుడు జరిగి ఉండదు. అందుకే ఇలాంటి వెబ్ సిరీస్ నెవ్వర్ బిఫోర్ ఎవ్వర్ ఆఫ్టర్ అనిపిస్తుంది. తమిళంలో రూపొందబోతున్న ఈ వెబ్ సిరీస్ ఇండియన్ అన్ని భాషలతో పాటు ఇంగ్లీష్ లో కూడా డబ్ అవ్వబోతుంది. మణిరత్నం మరియు జయేంద్రలు కలిసి ఈ వెబ్ సిరీస్ ను భారీ మొత్తంతో నిర్మించబోతున్నారు. ప్రముఖ ఓటీటీ ఈ వెబ్ సిరీస్ ను రికార్డు ప్రైజ్ పెట్టి కొనుగోలు చేసేందుకు సిద్దంగా ఉందని తమిళ మీడియా సర్కిల్స్ లో వార్తలు వస్తున్నాయి. ఇంత మంది టెక్నీషియన్స్ మరియు నటీ నటులను ఒక్క ప్రాజెక్ట్ కోసం ఒప్పించడం అనేది కేవలం మణిరత్నంకు మాత్రమే సాధ్యం అయ్యింది.

## 'ఆర్.ఆర్.ఆర్' కోసం అలియా వచ్చేస్తోంది..!



బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న 'ఆర్.ఆర్.ఆర్' చిత్రంలో నటించనున్న సంగతి తెలిసిందే. పాన్ ఇండియా మూవీగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఎన్టీఆర్ కు జోడిగా ఐరిష్ నటి ఒలివియా మోరిస్ నటిస్తుండగా.. రామ్ చరణ్ కు జోడిగా అలియా భట్ నటించనుంది. అలియా ఈ చిత్రంలో సీత పాత్రలో కనిపించనుంది. ఈ బ్యూటీ ఆర్.ఆర్.ఆర్ సెట్ లో అడుగుపెట్టే ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. ఆలియా నవంబర్ ఫస్ట్ వీక్ లో హైదరాబాద్ కి వచ్చి 'ఆర్.ఆర్.ఆర్' టీమ్ తో జాయిన్ అవుతుందని సమాచారం. చరణ్ – ఎన్టీఆర్ పాల్గొనే కొన్ని కీలక సన్నివేశాల చిత్రీకరణలో ఆలియా కూడా ఉంటారని తెలుస్తోంది. ముందుగా ఈ సీన్స్ ని పూణే లొకేషన్స్ లో షూట్ చేయడానికి ప్లాన్స్ చేసుకున్నారు. అయితే కరోనా వైరస్ నేపథ్యంలో ప్లాన్ మారిపోయింది. ఇటీవలే హైదరాబాద్ లో ఈ చిత్ర షూటింగ్ తిరిగి ప్రారంభమైంది. కాగా బాలీవుడ్ హీరో సుశాంత్ సింగ్ రాజ్ పుత్ ఆత్మహత్య తర్వాత అలియా భట్ పై తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో 'ఆర్.ఆర్.ఆర్' ప్రాజెక్ట్ నుంచి ఆమెను తప్పించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. అయితే ఇటీవల రాజమౌళి ఈ వార్తపై స్పందిస్తూ 'ఆలియా భట్ ఫెంటాస్టిక్ పెర్ఫామర్. మా సినిమాలో చేయాల్సిన క్యారక్టర్ కి తను ఫర్ఫెక్ట్ గా సూట్ అవుతుంది. అందుకనే ఆమెను అప్రోచ్ అయ్యాం. తను కూడా ఎగ్జైట్ అయ్యి ఈ సినిమాలో యాక్ట్ చేయడానికి ఒప్పుకుంది. తన పర్సనల్ లైఫ్ లో జరిగింది నా సినిమాకి ఎఫెక్ట్ అవుతుందని అనుకోవడం లేదు' అని క్లారిటీ ఇచ్చాడు. అలియా భట్ 'ఆర్.ఆర్.ఆర్' తో పాటు సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో 'గంగూబాయ్' సినిమాలో నటిస్తోంది. అలానే అక్కినేని నాగార్జున – అమితాబ్ బచ్చన్ – రణబీర్ కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'బ్రహ్మాస్త్ర' సినిమాలో కూడా అలియా నటిస్తోంది.

## 'గోన గన్నారెడ్డి'గా బాలయ్య...!



నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం బోయపాటి శ్రీను దర్శకత్వంలో హ్యాట్రిక్ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. బాలయ్య కెరీర్లో 106వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ మూవీలో ఆయన ద్విపాత్రాభినయం చేస్తున్నారని సమాచారం. అయితే బిబి3 తర్వాత బాలకృష్ణ తదుపరి సినిమా చారిత్రక నేపథ్యంలో ఉండబోతోందని తెలుస్తోంది. పౌరాణిక చారిత్రక సాంఘిక జానపద చిత్రాల్లో నటించిన నందమూరి తారకరామారావు తెలుగు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారు.

ఆయన నటవారసుడిగా బాలకృష్ణ కూడా అప్పుడప్పుడు తనకి ఇష్టమైన పౌరాణిక చారిత్రక పాత్రలు వేయడానికి ఆసక్తి చూపిస్తూ ఉంటాడు. ఇంతకుముందు 'పాండురంగడు' 'శ్రీరామరాజ్యం' 'గౌతమీపుత్ర శాతకర్ణి' వంటి సినిమాలలో నటించి ప్రశంసలు అందుకున్నాడు. ఈ క్రమంలో ఇప్పుడు మరో చారిత్రక వీరుడు 'గోన గన్నారెడ్డి' పాత్రలో బాలయ్య నటించనున్నాడని తెలుస్తోంది.

కాగా కాకతీయుల చరిత్రలో చారిత్రక వీరుడు గోన గన్నారెడ్డి కి ప్రత్యేక స్థానం ఉంటుంది. వారి కాలంలో రుద్రమదేవి తర్వాత ఆ స్థాయిలో గుర్తింపు పొందిన గోన గన్నారెడ్డి పాత్రలో నటించడానికి బాలయ్య రెడీ అవుతున్నాడు. ఇంతకముందు గుణశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'రుద్రమదేవి' సినిమాలో గోన గన్నారెడ్డి పాత్రలో అల్లు అర్జున్ నటించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు గోన గన్నారెడ్డి పాత్రలో బాలకృష్ణ తెరపై కనిపించి అభిమానులను అలరించనున్నారు. బోయపాటి శ్రీను ప్రాజెక్ట్ పూర్తైన తర్వాత 'గోన గన్నారెడ్డి' సినిమా ప్రారంభమవుతుందని తెలుస్తోంది. ఈ చిత్రానికి ఎవరు దర్శకత్వం వహిస్తారనేది త్వరలోనే వెల్లడికానుంది.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com